జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 48 విశాఖపట్నం బుధవారం 26 అక్టోబరు 2022 8 పేజీలు వెల : 5.00

# బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్



లండన్ ప్రజాపాలన ప్రతినిధి: : భారత సంతతికి చెందిన రిషిసునాక్ (42) బ్రిటన్ ప్రధాని బాధ్యతలు చేపట్టారు. ఆయనను ప్రధానిగా బ్రిటన్ రాజు చార్లెస్ -3 నియమించినట్లు ప్యాలెస్ ప్రకటించింది. కన్జర్వేటివ్ పార్టీకి చెందిన బోరిస్ జాన్సన్ ప్రధాని రేసు నుండి వైదొలగడం, పెన్నీ మోర్డాంట్‌కు తగినంత మద్దతు లభించకపోవడంతో రిషికి మార్గం సుగమమైంది. ప్రధానిగా తనకు మద్దతు ఉందని ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలని చార్లెన్ -3ని కోరినట్లు సమాచారం. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేందుకు తన వంతు కృషి చేస్తానని, బ్రిటన్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని, అద్భుతాలు సాధించగలమని అన్నారు. అంతకుముందు చార్లెస్-3కి లిజ్ ట్రస్ తన రాజీనామాను సమర్పించారు. 200 ఏళ్లలో బ్రిటన్ అత్యున్నత పదవిని చేపట్టిన పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు రిషి సునాక్. మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామా చేయడంతో ఈ ఏడాదిలోనే రిషిసునాక్ బ్రిటన్ మూడవ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. బుధవారం పార్లమెంటులో మొదటి సెషన్‌ను ఎదుర్కోనున్నారు.

# దాల్మియా కంపెనీకి ఒక్క అడుగు కూడా ఇచ్చేది లేదు

## ఆదివాసీలు




భువనేశ్వర్ ప్రజాపాలన ప్రతినిధి: : దాల్మియా సిమెంట్ కంపెనీకి ఒక్క అడుగు భూమి కూడా ఇచ్చేది లేదని ఒడిశాలోని ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు. తమ భూమిని అక్రమంగా దాల్మియా కంపెనీ (ఒడిశా సిమెంట్ లిమిటెడ్ -ఒసిఎల్)కి కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ భూ సేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపడుతున్నారు. 'జన సంఘటన ఫోరమ్ ఫర్ గ్రామ సభ' బ్యానర్ కింద ఈనెల 18 నుండి 21వరకు 100 కి.మీ పాదయాత్ర చేపట్టారు. రాజ్‌గంగ్‌పూర్ బ్లాక్‌లోని కుకుదా, అలందా, కేసర్‌మల్, జాఘుర్‌పూర్, కేతంగ్ పంచాయితీలకు చెందిన సుమారు ఐదువేల మంది ఆదివాసీలు ఈ పాదయాత్రను చేపట్టాయి. ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న వారిని అధికారులు అడ్డుకున్నారు. దీంతో ఆ రాత్రంతా తాము చలిగాలుల్లో అక్కడే ఉండిపోయినట్లు వెల్లడించారు. తమ డిమాండ్లు వెల్లడిస్తూ ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి విడుదల చేశారు. ఐదు పంచాయితీల పరిధిలోకి వచ్చే 750 ఎకరాల భూమిని ఆదివాసీలు వ్యతిరేకిస్తున్నప్పటికీ.. అక్రమంగా దాల్మియా సిమెంట్ కంపెనీకి కేటాయించారని పేర్కొన్నారు. ఆ ఒప్పందం పూర్తయితే... సుమారు 57 గ్రామాలకు చెందిన 60వేల మంది ఆదివాసీలు నిరాశ్రయులవుతారని, వారు జీవనోపాధి కోల్పోతారని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ గుర్తింపు పోతుందని స్పష్టం చేశారు. ఆదివాసీలమైన మాకు భూమి కేవలం జీవనోపాధి కోసం మాత్రమే కాదని, తమ శరీరంలో ఒక భాగమని జనసంఘటన ఫోరమ్ ఫర్ గ్రామ సభ అధ్యక్షుడు బిబోల్ తోపే పేర్కొన్నారు. భూమి తమ జీవితంతో, గుర్తింపు, సంస్కృతి, భాషతో ముడిపడి ఉందని, అందుకే 2017 నుండి తమ భూమిని కాపాడుకునేందుకు ఉద్యమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో రాళ్ల తవ్వకాలను విస్తరించేందుకు దాల్మియా-ఒసిఎల్ ప్రైవేట్ కంపెనీ అయిన దాల్మియా భారత్‌కు అదనంగా 2,150 ఎకరాల భూమిని కేటాయించాలని కోరింది. ఈ విస్తరణలో భాగంగా 750 ఎకరాలను కేటాయించినట్లు తెలిపారు.

# నేడు మల్లికార్జున ఖర్గేకు కాంగ్రెస్ పగ్గాలు



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రేపు మల్లికార్జున ఖర్గే బాధ్యతలు చేపట్టనున్నారు. బుధవారం ఉదయం ఖర్గే పార్టీ పగ్గాలు అందుకోనున్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొంటారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, సీఎల్పీ నాయకులు, కాంగ్రెస్ పాలిత రాష్ట్ర మంత్రులు ఇతరులు పాల్గొంటారు. ఇప్పటికే వారికి ఆహ్వానాలు పంపారు. 24 ఏండ్ల తర్వాత ప్రెసిడెంట్ అయిన గాంధీ కుటుంబేతర వ్యక్తిగా ఖర్గే నిలిచారు. కాంగ్రెస్ ప్రెసిడెంట్ పదవికి సీనియర్ నేతలు ఖర్గే, థరూర్ పోటీ పడగా ఈ నెల 17న ఓటింగ్ జరిగింది. మొత్తం 9,385 మంది పార్టీ డెలిగేట్లు ఓటు వేశారు. ఖర్గేకు 7,897 ఓట్లురాగా, థరూర్?కు 1,072 ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ వెల్లడించారు.

# సిత్రాంగ్ తుఫాన్.. ఏపీకి తప్పిన ముప్పు




అమరావతి: సిత్రాంగ్ తుఫాన్ బంగ్లాదేశ్‌ను అతలాకుతలం చేస్తోంది. తుఫాన్ బీభత్సానికి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాక్స్ బజార్ తీరం నుంచి వేల మందిని పునారావాస కేంద్రాలకు తరలించారు. 576 షెల్టర్లను సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే విద్యాసంస్థలనూ పునారావాస కేంద్రాలుగా మారుస్తామని కాక్స్ బజార్ డిప్యూటీ కమిషనర్ రషీద్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిత్రాంగ్ తుఫాన్ ఇవాళ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్?ల మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీన్ని ప్రభావంతో రెండు రోజుల పాటు పశ్చిమ బెంగాల్, అసోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలండ్, మిజోరాం రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సిత్రాంగ్ ముప్పు ఏపీపై లేనప్పటికీ చలి తీవ్రత మాత్రం పెరుగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రంలోనూ చలి తీవ్రత పెరిగింది.

# ఈ నెల 27న సీఎం జగన్ నెల్లూరులో పర్యటన



అమరావతి: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈనెల 27న నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ముత్తుకూరు మండలం నేలటూరులో ఏపీజెన్‌కో ప్రాజెక్ట్ మూడో యూనిట్ (800 మెగావాట్లు)ను సీఎం జాతికి అంకితం చేయనున్నారు. జగన్ గురువారం ఉదయం 9:30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి, 10:55 గంటలకు కృష్ణపట్నం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 11:10 గంటల నుంచి మధ్యాహ్నం 1:10 గంటల వరకు నేలటూరులో ఏపీజెన్‌కో ప్రాజెక్ట్ మూడో యూనిట్ (800 మెగావాట్లు)ను సీఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. తిరిగి 3:30 గంటలకు తాడేపల్లి నివాసానికి ముఖ్యమంత్రి జగన్ చేరుకోనున్నారు.

# మహా ఘట్ బంధన్ మరింత స్ట్రాంగ్ : తేజస్వి



పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ 'మహా ఘట్ బంధన్' కు ఉద్వాసన చెప్పి బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో చేరుతారంటూ వస్తున్న వదంతులను రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్ తోసిపుచ్చారు. మహా ఘట్ బంధన్ మరింత బలోపేతం కానున్నదని జెహ్నాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కూటమి సభ్యులకు తమ పార్టీ పూర్తి వెన్నుదన్నుగా నిలబడుతుందని, మొకమ , గోపాల్‌గంజ్ లలో జరుగనున్న రెండు ఉప ఎన్నికలనూ గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. "కూటమి భాగస్వాములతో కలిసి రెండు సీట్లలో మేము పోటీ చేయాలని నిర్ణయించాం. మొకమ నియోజకవర్గం మా సిట్టింగ్ నియోజకవర్గం. గోపాల్‌గంజ్ నా సొంత జిల్లా. రెండు స్థానాల్లోనూ మహా ఘట్ బంధన్ గెలిచి తీరుతుందని మేము గట్టి నమ్మకంతో ఉన్నాం" అని తేజస్వి తెలిపారు. (మిగతా 2లో..)

# హైకోర్టు ఆదేశాలు పరిహాసం..!




అమరావతి: నిషేధ భూముల జాబితా 22(ఏ)1(ఇ) కేసుల పరిష్కారం రాష్ట్రస్థాయిలోనే జరగాలని, త్రిసభ్య కమిటీయే వాటిని పరిష్కరించాలని హైకోర్టు ధర్మాసనం 2015లోనే విస్పష్ట తీర్పు ఇచ్చింది. రాష్ట్ర స్థాయి కమిటీలో రిటైర్డ్ జిల్లా జడ్జికి చోటు కల్పించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), సర్వే కమిషనర్‌తోపాటు ఒక రిటైర్డ్ జిల్లా జడ్జితో కమిటీని ఏర్పాటు చేస్తూ నాటి సర్కారు 2016లోనే జీవో 300 జారీ చేసింది. గుంటూరుకు చెందిన ఓ రిటైర్డ్ జడ్జిని సభ్యుడిగా నియమించింది కూడా. అయితే కొన్ని కారణాలతో ఆయన రాజీనామా చేశారు. ఈలోగా రాష్ట్రంలో ఎన్నికలు వచ్చాయి. జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక.. ఈ త్రిసభ్య కమిటీని పునర్వ్యవస్థీకరించాలని హైకోర్టులో ప్రభుత్వ భూముల(రెవెన్యూ) కేసులు వాదించే న్యాయవాది అప్పటి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏకు లేఖ రాశారు. రిటైర్డ్ జిల్లా జడ్జి ర్యాంకు న్యాయాధికారి లేకుండా 22(ఏ)1(ఇ) కేసులు సెటిల్ చేస్తున్నారని.. అవి న్యాయ పరిశీలనలో నిలబడవని, పైగా అలా చేయడం కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని అందులో హెచ్చరించారు. ఇదే అంశాన్ని గుర్తుచేస్తూ మరో రెండు లేఖలు రాశారు. కానీ ఇప్పటి వరకు సర్కారు ఈ అంశంపై స్పందించలేదు. ఇటీవల నిషేధ భూముల కేసుల పరిష్కారాన్ని పూర్తిగా జిల్లా కలెక్టర్లకు బదిలీచేస్తూ రెవెన్యూశాఖ ఆదేశాలిచ్చింది. అంటే కీలక కేసుల పరిష్కారం కలెక్టర్లకే అప్పగించారు. ఇదే అదనుగా నేతలు రెచ్చిపోయారు. కలెక్టర్లపై ఒత్తిడి తీసుకొచ్చి వివాదస్పద కేసుల పరిష్కారం కోసం పట్టుబట్టారు. దీంతో ఈ కేసులు తాము చేపట్టలేమని కలెక్టర్లు చేతులెత్తేశారు. జిల్లా స్థాయిలో రిటైర్డ్ జిల్లా జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. (మిగతా 2లో..)

Our Voice
అంబేడ్కర్ TV
(మాస్టర్ కీ టీవీ)
Our Right
(A UNIT OF JAI B BHOOMI NEWS CHANNEL LTD)
CIN NO: U7999TG2018PLC128263
GSTN:36AAECJ3935G1ZK, PAN : AAECJ3935G
https://youtube.com/c/MasterkeyTvNews
ambedkartvchannel2018@gmail.com

డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆశయ మిషన్ లో భాగస్వామ్యులు అవ్వండి

మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆలోచనా విధానమైనటువంటి పే బ్యాక్ టూ సొసైటీ, అను ఆశయంతో 2001 లో స్నేహ క్లబ్ గా ప్రారంభమై 15 సంస్థలను ఒకదాని తరువాత ఒకటి బ్యాంకింగ్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు సంస్థలను స్నేహ గ్రూప్ గా నిర్మించి ఇప్పుడు బహుజనుల కొరకు మాస్టర్ కీ TV ఛానెల్(అంబెడ్కర్ టీవీ ) ను స్నేహ గ్రూప్ లో భాగంగా నిర్మించ తలపెట్టాము. గత 21 సంవత్సరాలనుండి నమ్మకానికి మారుపేరుగా నిలిచి బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నది స్నేహ గ్రూప్.

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు,
బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు" - డా. బి. ఆర్. అంబేడ్కర్

భారత దేశంలో ఈ మాస్టర్ కీ టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ) ప్రత్యేక ఛానల్ ఎందుకంటే?
1) బహుజనుల ఉద్యోగుల, సామజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న సమస్యల మీద ఫోకస్ చేయటానికి.
2) TV స్క్రీన్ మీద బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ ఫొటోలతో 24/7 కనిపిస్తూ, స్ఫూర్తిని నింపటానికి.
3) మండలాలు/నియోజకవర్గము వారీగా బహుజన నాయకులకు అంబేడ్కర్ టీవీ ఛానల్ యాజమాన్యులుగా చేయటానికి.
4) 100% బహుజనవాదముతో నడుస్తున్న ఛానల్.
5) ఈ దేశాభివృద్ధి కోరుకొనే ఎస్సి ఎస్టీ బీసీ, మైనారిటీ మరియు అభ్యుదయవాదుల వార్తలను ప్రసారం చేస్తున్న నెంబర్ -1 ఛానెల్.
6) ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పూలే, అంబేడ్కర్ల స్వేచ్ఛా వార్త విప్లవం.
7) 2025-26 తర్వాత మరాఠి, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర బాషలలో అంబేడ్కర్ టీవీ ఛానెల్ ను తీసుకు రావడానికి.
8) డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు కోరుకున్న మాస్టర్ కీ ని సాధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లాంటి సంస్థల యొక్క వార్తలకు ప్రాధాన్యం కల్పించటానికి.

మన మాస్టర్ కీ టీవీ కేబుల్ ఛానల్ ని, శాటిలైట్ టీవీ లైసెన్స్ పొందేందుకు ప్రణాళిక రచిస్తూ, వాటికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరిని TV ఛానల్ లో బాగస్వామ్యులుగా చేయటానికి నిర్ణయించడం జరిగింది. ప్రతి ఒక్క వాటా/సభ్యత్వం ఒక్కంటికి రు. 1000 చొప్పున కనీసము 10కి (10,000 రూపాయలు)తక్కువ కాకుండా, ఎన్ని వాటాలు/ సభ్యత్వాలు కావాలంటే అన్ని వాటాలు/ సభ్యత్వాలు ఇవ్వటానికి నిర్ణయించడం జరిగింది. మీకిచ్చిన వాటాలను అమ్మదలుచుకుంటే 2025 -26 సం. తరువాత, మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకొనవచ్చును.
ఈ మిషన్ను విజయవంతం చేయడానికి మీ ఉద్యోగ సంఘాలను, ఉద్యోగులను, సామాజిక మరియు రాజకీయ వేత్తలను, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులను ఆహ్వానిస్తున్నాం. డి మాట్ అకౌంట్ ఓపెన్ చేసే బాధ్యతను కంపెనీ తీసుకుంటుంది.

మన సంస్థలను మనమే నిర్మించుకోవాలనిడా. బి. ఆర్. అంబేడ్కర్ మాటలను నిజం చేసే క్రమంలోప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనవి.

Dr.K. శివ భాగ్య రావు, IRS-vrs Chairman
డా. గూడూరు సీతా మహాలక్ష్మి AP State Incharge (PARS)
డా. జె.బి.రాజు, IIS-vrs Managing Director

-:బ్రాంచ్ ఆఫీస్‌లు:-
హైదరాబాద్ : CH.విజయ్ - 7660027682
వైజాగ్ : అల్లాడి పున్నారావు- 9581616209
విజయవాడ-1 : నమ్మి అప్పారావు -9440137451
విజయవాడ-2: అంబేడ్కర్-9652364840
పొన్నూరు : P. ప్రకాశం - 8639287100
బాపట్ల : K. వరప్రసాద్ - 9440320562
కర్లపాలెం : K.రాజేశ్వర రావు -7732078794
చెరుకుపల్లి : Ch.డేవిడ్ - 8374268989

CORPORATE OFFICE: 6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
E-mail : ambedkartvchannel2018@gmail.com | website :www.ambedkartv.org | Tel : 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel

# మహిళా కమిషన్ మహిళల కోసమా.. వైసీపీ కోసమా..?



నరసాపురం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :మూడు పెళ్లిళ్ల అంశంపై వ్యాఖ్యానించిన పవన్ కళ్యాణ్ కు మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ నోటీసులు జారీచేయడాన్ని ఖండిస్తున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ మహిళల రక్షణ కోసం పనిచేస్తుందా లేక వైసిపి కోసం పనిచేస్తుందా అని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ప్రశ్నించారు. మహిళా కమీషన్ అంటే మహిళల పరిరక్షణ కోసం పనిచేయాలని మహిళలకు అన్యాయం జరిగితే వారికి న్యాయం చేయాలని రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పనిచేయాలని ఆమె అన్నారు. వాసిరెడ్డి పద్మ చైర్ పర్సన్ అయిన తరువాత మహిళా కమీషన్ రాజకీయ కమీషనుగా, వైసిపి కమీషనుగా మారిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వాసిరెడ్డి పద్మ ఆలోచనలు మహిళా కమీషన్ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆమె తన నిర్ణయాలపై పునరాలోచన చేయాలని డాక్టర్ రాజలక్ష్మి సూచించారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు, బోండా ఉమాలు అత్యాచారానికి గురైన మానసిక వికలాంగురాలిని పరామర్శించేందుకు వెళితే వారికి మహిళా కమీషన్ నోటీసులు ఇవ్వగా నేడు మరొక ప్రతిపక్షనాయకుడైన పవన్ కళ్యాణ్ కు కూడా పద్మ నోటీసులు జారీచేయడం హాస్యాస్పదమని మహిళా కమీషన్ కేవలం నోటీసులు జారీచేసేందుకే ఉందా అని ఆమె ప్రశ్నించారు. మూడు పెళ్లిళ్లపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలలో తప్పేముందని ఆయనకు నోటీసులు జారీ చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. వైసిపి నాయకులు ఇదంతా కక్షసాధింపుకే చేస్తున్నారని, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల్లో మహిళలను కించపరిచేలా ఏమున్నాయని ప్రశ్నించారు. ఎన్.సి.ఆర్.బి సర్వే ప్రకారం భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ లైంగిక దాడుల్లో రెండవ స్థానంలో ఉందని, బౌతిక దాడుల్లో మొదటి స్థానంలో ఉందని మానవ అక్రమరవాణా, కిడ్నాపులు, మైనర్లపై అత్యాచారాలపై మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుర్మార్గాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని, మహిళలకు న్యాయం చేయాలని, వీటిపై మహిళా కమిషన్ దృష్టి సారించాలని డాక్టర్ రాజ్యలక్ష్మి హితవు పలికారు.

## రాజుపాలెం మండలం బలిజేపల్లిలో డాక్టర్ కోడెల మొబైల్ అన్న క్యాంటీన్



రాజాపాలెం. ప్రజాపాలన ప్రతినిధి: ఆకలి అన్నవారికి పట్టెడన్నం పెట్టాలనే నా తండ్రి ఆశయాలను కొనసాగించడమే తన లక్ష్యమని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇస్కాన్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది.ఇందులో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని,రాజుపాలెం మండలం,బలిజేపల్లి గ్రామం లో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పేదవాని ఆకలి విలువ తెలిసిన తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు,తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాల మేరకు నిరుపేదలైన ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే మంచి ఉద్దేశంతో డాక్టర్ కోడెల శివప్రసాదరావు మొబైల్ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఆయా గ్రామాల్లోని ప్రతి ఒక నిరుపేద కి కడుపు నింపడం జరుగుతుందని, ఇందులో రాజకీయాలకు, పార్టీలకు,కులమతాలకు, అతీతంగా నాణ్యమైన రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో నిరుపేదలకు,రైతు కూలీలకు,చిన్నారులకు యువ నేత డాక్టర్ కోడెల శివరాం ఆదేశాల మేరకు అన్నదానం చేశారు.తమ అభిమాన నేత డాక్టర్ కోడెల శివరాం ప్రతి పేదవాడికి కడుపు నిండేలా భోజనం ఏర్పాటు చేయడం సంతోషం కలిగించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా ఘట్ బంధన్ మరింత స్ట్రాంగ్ : తేజస్వి

(మొదటి పేజీ తరువాయి)

నితీష్ కుమార్ మాజీ సన్నిహితుడు ప్రశాంత్ కిషోర్ ఇటీవల నితీష్ తిరిగి ఎన్డీయేలో చేరవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జేడీయూ ఎంపీ హర్షవర్ధన్‌ను రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ పదవికి రాజీనామా చేయమని నీతీష్ కోరకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. బీహార్ మాజీ సీఎం, మహా ఘట్ బంధన్‌లో భాగస్వామిగా ఉన్న హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) చీఫ్ జితిన్ రామ్ మాంఝీ సైతం ఇటీవల మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఎన్డీయేలోకి తిరిగి వెళ్లాలని నితీష్ నిర్ణయం తీసుకుంటే తాను ఆయన వెంటే ఉంటానని చెప్పారు. ఈ నేపథ్యంలో తేజస్వి తాజా స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది. "మాంఝీ మా సీనియర్. ఆయన మాకు గార్డియన్ వంటివారు. మా కూటమి (మహా ఘట్ బంధన్) చెక్కుచెదరదు. మాంఝీ కూడా ఈ విషయంలో ఏకీభవిస్తున్నారు" అని తేజస్వి యాదవ్ అన్నారు. తేజస్వి ఈ మాట అంటున్నప్పుడు ఆయన పక్కనే ఉన్న మాంఝీ సైతం తలవూపుతూ అవుననే సంకేతమిచ్చారు.

## హైకోర్టు ఆదేశాలు పరిహాసం..!

(మొదటి పేజీ తరువాయి)

వారు సిఫారసు చేసిన కేసుల పరిష్కారం చేపడతామన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. అది కూడా ఎంపిక చేసిన ఏడు జిల్లాలకే పరిమితమయ్యేలా కమిటీలు ఏర్పాటు చేస్తూ జీవో 681ని జారీచేసింది. ఇందులో అన్నింటికంటే కీలకమైన విజయనగరం జిల్లాను మినహాయించారు. విశాఖను మాత్రం కమిటీల జాబితాలో చేర్చారు. నిజానికి విశాఖలో ఉన్న నిషేధ భూముల కేసుల పరిష్కారం అంత సులువు కాదు. అక్కడి నేతలను కాదని సెటిల్ చేసే పరిస్థితి ఉందా? దాని పక్కనే ఉన్న విజయనగరం జిల్లాలో కేసుల పరిష్కారానికి జిల్లా జడ్జి సారథ్యంలో కమిటీ ఏర్పాటు చేయకపోవడం ఇప్పుడు తీవ్ర అనుమానాలు, సందేహాలను రేకెత్తిస్తోంది. రూ.50 కోట్ల విలువైన భూముల సెటిల్మెంట్ చేస్తే ప్రభుత్వానికి నివేదించాలంటోన్న రెవెన్యూ శాఖ.. అంత కంటే ఖరీదైన భూముల పరిష్కారంలో జీవో 300ని పాటించకపోవడం వెనుక మర్మమేమిటని నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

## మంగినపూడి బీచ్ వద్ద కార్తీక పౌర్ణమి ఏర్పాట్లు చేయాలి!: ఎమ్మెల్యే పేర్ని నాని



మచిలీపట్నం కలెక్టరేట్: అక్టోబర్ 25 ప్రజాపాలనవచ్చే నెల 8 న కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాల సందర్భంగా సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రివర్యులు, కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మచిలీపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని స్పందన మీటింగ్ హాల్లో వివిధ శాఖల అధికారులతో పాండురంగ స్వామి ఉత్సవాలపై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన కార్తీక పౌర్ణమి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోవిడ్ కారణంగా వరుసగా రెండు సంవత్సరాలు సముద్ర స్నానాలు సరిగా జరగలేదన్నారు. 2019 సంవత్సరం తర్వాత, భగవంతుని దయతో కోవిడ్ ఉధృతి తగ్గిన కారణంగా ఈ ఏడాది సముద్ర స్నానమాచరించేందుకు 1.50 లక్షల నుంచి రెండు లక్షల మంది వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఘనంగా చేయాలన్నారు. మంగినపూడి బీచ్ వద్ద 125 కేవీ మూడు జనరేటర్లు సంసిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ రద్దీ ఏర్పడితే చక్కదిద్దేందుకు మూడు క్రేన్లు అత్యవసరమన్నారు. చిలకలపూడి కూడలి, శిరివెళ్ల పాలెం, బీచ్ వద్ద పార్కింగ్ ఏరియా వద్ద వీటిని ఉంచాలన్నారు. అలాగే మూడు ప్రైవేట్ అంబులెన్స్ మంగినపూడి బీచ్ వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 108 104 అంబులెన్స్ సేవలను ఉపయోగించరాదన్నారు. మన జిల్లా నుండే కాక గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి కూడా యాత్రికులు వచ్చే అవకాశం ఉందన్నారు. మచిలీపట్నం బస్టాండ్ నుండి బీచ్ వద్ద బడ్డీల సెంటర్ వరకు కనీసం 50 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. బడ్డీల సెంటర్ వద్ద ఆర్టీసీ బస్సులకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ఆటోలకు, ప్రయివేటు వాహనాలకు వేరుగా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఏడు చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖకు ఎమ్మెల్యే పేర్ని నాని సూచించారు. డెకరేషన్ లైటింగ్ తో పాటు ఫ్లడ్ లైట్లు అమర్చాలన్నారు బడ్డీల సెంటర్ పార్కింగ్ వద్ద నుండి వృద్ధులు, వికలాంగులను బీచ్ వరకు తీసుకెళ్లటానికి రవాణాశాఖ 8 ఆటోలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాటరీ ఆటోల ఏర్పాటు విషయమై పరిశీలించాలన్నారు. నవంబర్ మూడో తేదీ నుంచి సందర్శకులు పాండురంగ దేవాలయాన్ని సందర్శిస్తారన్నారు. ఈ నెలాఖరు నుండి దేవాలయంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని నిర్వహిస్తున్న పూజలు వినపడే విధంగా మైక్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగేరథోత్సవం సందర్భంగా నగరంలో ఊ రేగింపు నిర్వహిస్తారని, నగరంలో పండుగ వాతావరణం కల్పించేలా ప్రధాన వీధుల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సముద్రం ఒడ్డున యాత్రికుల రద్దీని నియంత్రించటానికి బీచ్ వద్ద 200 మీటర్లకు ఒకటి చొప్పున బారికేడ్లు ఏర్పాటుచేయాలన్నారుసముద్రస్నానం ఆచరించిన అనంతరం సందర్శకులు దత్తాశ్రమాన్ని సందర్శిస్తారన్నారు. అక్కడ కూడా బారికేడ్లు ఏర్పాటు చేయాన్నారు. బీచ్‌లో శానిటేషన్ నిరంతరం నిర్వహించేందుకు పారిశుధ్య సిబ్బందిని మూడు షిఫ్టుల్లో ఏర్పాటుచేయాలన్నారు. మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ మహిళా కానిస్టేబుల సముద్ర స్నానాలకు దేవాలయాల సందర్శనకు సందర్శకులు ఉపవాసంతో వచ్చే అవకాశం ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, బిపి, షుగర్ అత్యావసర మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. కోవిడ్ నియంత్రణకు సందర్శకుల క్యూల వద్ద శానిటైజర్లు, మాస్క్ లు అందజేయాలన్నారు. అత్యవసరపరిస్థితులను ఎదుర్కొనేందుకు 108 వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ద్వారా తాగునీటి సరఫరాకు ఎనిమిది ప్రాంతాల్లో వాటర్ స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు, పలు ట్యాంకర్లతో నీళ్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాలలో స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయలన్నారు. హెూటళ్ల వద్ద పరిశుభ్రమైన ఆహారం అందించేలా అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. బీచ్ వద్ద అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మెరైన్ పోలీసుల పహారాతో పాటు కనీసం 10 బోట్లు, ఒక్కొక్క బోటుకు కనీసం 6 మంది గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు ఏర్పాట్లు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. పెదపట్నం బీచ్, సాగర సంగమం వద్ద బోట్లు, గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. బీచ్‌లో పోలీసు శాఖ ద్వారా ఎత్తైన టవర్లు పైనుంచి బైనాక్యులర్ల ద్వారా పరిశీలన మైకు ద్వారా హెచ్చరికలు చేసే ఏర్పాట్లు చేయాలన్నారు. సిసి కెమెరాలను ఏర్పాటుచేయాలన్నారు. ప్రజలకు మైకు ద్వారా సమాచారాలను చేరవేయటానికి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. దేవదాయశాఖ ద్వారా సందర్శకులకు ప్రసాదం, పులిహెూర ప్యాకెట్లు అందించాలన్నారు. స్థానిక కృష్ణా యూనివర్సిటీ విద్యార్థులతో పాటు వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ఎన్ సిసి విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల సేవలు వినియోగించుకోవాలన్నారు. చిలకలపూడి గేట్ నుండి బీచ్ వరకు జంగిల్ క్లియరెన్సు చేయాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు జంగిల్ క్లియరెన్స్ తో పాటు ఆయా ప్రాంతాల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలన్నారు. ఐసిడిఎస్ ద్వారా చిన్నపిల్లలకు పాలు సరఫరా ఏర్పాట్లతో పాటు తప్పిపోకుండా ట్యాగింగ్ చేయటానికి సిబ్బందితో బందాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్సైజ్ శాఖ ద్వారా బెల్టు షాపులు నియంత్రించాలన్నారు. అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, ఆర్‌డిఒ ఐ కిషోర్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, ముడా విసి నారాయణరెడ్డి, తహసిల్దార్ సునీల్ బాబు, మచిలీపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, డిఎస్పి మాసుంబాషా, మహబూబ్ బాషా,డిపిఒ నాగేశ్వర్ నాయక్, ట్రాఫిక్ డిఎస్పి భరతమాతాజి, డి సి ఓ వి వి ఫణి కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సత్యనారాయణ రాజు, ఏ ఈ సుగుణ, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, తాళ్లపాలెం మాజీ సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా పిల్లా శ్రీధర్...




గొల్లప్రోలు, ప్రజాపాలన ప్రతినిధి: : అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి తక్షణం సాయం కింద ప్రభుత్వం వెంటనే 5 లక్షల రూపాయలు అందించాలని పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల కాలంలో గొల్లప్రోలు నగర పంచాయతీ ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమాదానికి గురై రెండు ఇల్లులు అగ్నికి ఆహుతయ్యాయి.సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విషయం తెలుసుకున్న పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా బాధిత కుటుంబాలకు బియ్యాన్ని మరియు ఆర్థిక సహాయాన్ని డాక్టర్ పిల్లా శ్రీధర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ సతీష్, నాగు,గంగాధర్,సాయి, శ్రీను, బాలాజీ, భగవాన్,మనీ,వి.సతీష్,ప్రసాద్, నూకరాజు,తదితరులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డి పద్మకు సూటి ప్రశ్న



హిందూపురం: ప్రజాపాలన ప్రతినిధి: వాసిరెడ్డి పద్మ నోటీస్ రాజ్యాంగ విరుద్ధంగా ఉందని,వ్యక్తి యొక్క ప్రాథమిక హుక్కులు, వ్యక్తిగత ప్రతిష్ఠకి భంగం కలిగిస్తుందని ఉమ్మడి అనంతపురం జల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము అన్నారు వాసి రెడ్డి పద్మ ఇచ్చిన నోటీసుకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు .మీరు మన చట్టంలో ఏ పరిధి ప్రకారం నోటీస్ విడుదల చేసారు? పోనీ కళ్యాణ్ మాజీ భార్య ఎవరైనా మీకు పిర్యాదు చేసారా.?.. ఎవరో మెప్పు కోసం చేశారు...? మీ రాజకీయ కక్ష కోసం అధికార దుర్వినియోగం చేస్తారా? అంటే మీ దృష్టిలో వివిధ వ్యక్తిగత కారణాలతో విడిపోయిన అందరికీ నోటీసులు ఇస్తారా..? అని ఆయన ప్రశ్నించారు. అలా విడిపోయిన వారు మరల కొత్త జీవితం కొనసాగించకూడదా? అసలు రాజ్యాంగ కల్పించిన హక్కులను ఏ విధంగా హరిస్తారు. విడిపోయిన భర్త తన భార్య జీవితం సుఖప్రదంగా ఉండలని భరణం ఇవ్వడం తప్పా..? అంటే భరణం ఇవ్వడం న్యాయ విరుద్ధమా? రాజ్యాంగ విరుద్ధమా.? భారతీయ చట్టాలు మీద మీకు గౌరవం లేదా? అని అన్నారు.మరి వివాహ చట్టన్నీ కళ్యాణ్ ఏమైనా అతిక్రమించారా? పై ప్రశ్నలుకి సమాధానం చెప్పాలని, లేకపోతే నోటీస్ వాపసు చేసుకొని భారత రాజ్యాంగనికి క్షమాపణ చెప్పాలని,ఎవరో మెప్పు కోసం..లేదా మీ అధికార కాపాడుకోవడానికి మీ అధికార దుర్వినియోగం చేసి మీరు బలి కావద్దని హితవు పలికారు.

## ఐఐటి విద్యార్థికి అభినందన తెల్పిన బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి:.: ఐఐటి తిరుపతిలో సీటు సాధించిన బుచ్చిరెడ్డిపాలెం పట్టణానికి చెందిన మక్తాల సురేష్, ఆదిలక్ష్మి దంపతుల కుమారుడైన మక్తాల సుశాంక్ ను సోమవారం బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు వారి నివాసంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు పూలే, అంబేద్కర్ చూపిన బాటలో పయనించాలన్నారు. సుశాంక్ తల్లిదండ్రులిద్దరు ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఎందరో జీవితాలలో వెలుగులు నింపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అన్నం శ్రీనివాసులు, తుమ్మా రవి, గండికోట సుధీర్ కుమార్, ఎం. శ్రావణ్ కుమార్, టి.వెంకటేశ్వర్లు, పి. పెంచల ప్రసాద్, జి.నాగభూషణం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి



బుచ్చి టౌన్: ప్రజాపాలన ప్రతినిధి: సిరి లేఔట్ కాలనీ వాసులు మంగళవారం చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి దంపతులను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు.అనంతయం కాలనీలోని పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వార్డుల్లో పరిష్కార మార్గాలు చూపుతానని హామీ ఇచ్చారు.స్థానిక కౌన్సిలర్లను సమన్వయం చేస్తూ.. కాలనీల్లో ఉన్న స మస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కు సూచించారు.అనంతరం నగర ప్రజలకు దిపావళి శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సంకేతమని అందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లుగా వారు తెలిపారు. గత మూడేళ్లుగా కరోనా వల్ల దీపావళి పండగను పెద్దగా జరుపుకోలేదని, ఈ ఏడాది దీపావళి పండగ ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని చైర్ పర్సన్ ఆశాభావం వ్యక్తంచేశారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభవంతుల కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కళ్లేపల్లి వెంకట సుబ్బరాజు ఆదర్యంలో సభ్యత్వ నమోదు




అయినవిల్లి: అక్టోబర్25 ప్రజాపాలన ప్రతినిధి :తెలుగుదేశం పార్టీ ఈసారి వినూత్నంగా వాట్సాప్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభవంతుల కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి , పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండల నేత, కళ్లేపల్లి వెంకట సుబ్బరాజు ఆదర్యంలో...ఈ రోజు సోమవారం అయినవిల్లి మండలం నేదునూరి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేదునూరి గ్రామ,మరియు మండల ,ప్రజలు తెదేపా సభ్యులు, పార్టీ సానుభూతిపరులు సభ్యత్వం నమోదు/పునరుద్ధరణ చేసుకోవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,పి. గన్నవరం ఐ టీడీపి అధ్యక్షులు అప్పరి మహేష్ , మాజీ సొసైటీ ప్రెసిడెంట్ బూల జర్జీ, గ్రామ ప్రధాన కార్యదర్శి విపర్తి గోపాలకృష్ణ, బూల ప్రకాష్ , బూల దుర్గయ్య , తదితరులు పాలుగొన్నారు.

## నేడు పులేటికుర్రు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం




అంబాజీపేట:అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి. డాక్టర్ పినిపే శ్రీకాంత్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామంలో నేడు బుధవారం ఉదయం10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అమలాపురం కిమ్స్ హాస్పిటల్ వైద్యుల సే మెగా ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇయన అమలాపురం శాసన సభ్యులు మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా కొనసాగుతున్న పినిపే విశ్వరూప్ గారి కుమారుడు. ఈయన తండ్రి బాటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ పరిదిలో పలు ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈయన అభిమానులు శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా పి గన్నవరం నియోజకవర్గం, అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అందరూ ఉపయోగించుకోవాలని , ఆయన ఫాలోవర్స్ పాంప్లెట్ ముద్రించి ప్రసారం చేస్తున్నారు.

## చీరాలలో చేతి మగ్గాలని సందర్శించిన పి.లక్ష్మీ భీమేష్, స్టేట్ యమ్. యస్. యమ్. ఈ అసోసియేషన్ సలహా దారు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చేనేత పనికి పుట్టినిల్లు చీరాల కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు,పద్మశాలీ వర్గానికి చెందిన ప్రజా నాయకులు ప్రగఢ కోటయ్య కి ప్రధమ అనుచరులు నేటి తరానికి పెద్ద దిక్కు అవ్వారు ముసలయ్య ని చీరాలలో వారి స్వగృహంలో కలుసుకోవడం. వారు నిర్వహిచే వీవర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ని సందర్శించడం, వారితో మగ్గం పనిలో సుమారు ఐదు దశాబ్దాలుగా వస్త్రాలు నేయడం లో నైపుణ్యం కలిగిన వారి మగ్గాలని సందర్శించడం జరిగింది అని యమ్. యస్. యమ్. ఈ అసోసియేషన్ సలహాదారు పి. లక్ష్మీ భీమేష్ తెలిపారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పద్మశాలీ కుటుంబాలు అన్ని రకాల వస్త్రాలు నేయడం లో నైపుణ్యం కలిగిఉన్నారు, వారి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి డెబ్బై ఐదు సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఆజాదికా అమృత్ మహోత్సవం లో భాగంగా ఈ ప్రాంతంలో ఉన్న పద్మశాలీ కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక చేయూత అనేది వారికి చేరే అంశంపై వారిద్వారానే తెలుసుకోవడం జరిగింది అని తెలిపారు. ఇప్పటి కి కూడా యమ్. యస్. యమ్. ఈ ల గురించి వారికి తెలియదు అని, దీనిపై త్వరలోనే వారికి అవగాహన సదస్సు నిర్వహించుతాము అని పేర్కొన్నారు. అనంతరం అవ్వారు కోటయ్య సారధ్యంలో సీనియర్ చేనేత కుటుంబానికి శాలువా తో సత్కరించటం జరిగింది.

## డీబీహెచ్ పీయస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా పుల్లగూర సురేష్ ను నియమించిన డా.గోదా రమేష్ కుమార్



ప్రజాపాలన ప్రతినిధి: దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా పుల్లగూర సురేష్ ను నియమించినట్లు దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ తెలిపారు. ఈరోజు నరసరావుపేటలోని పల్నాడురోడ్ లో గల డీబీహెచ్ పీయస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అలవాల గ్రామానికి చెందిన పుల్లగూర సురేష్ ను డీబీహెచ్ పీయస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ నియామకపుపత్రం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో డీబీహెచ్ పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రవేట్ రంగ సంస్థలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తామని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేలా ఉద్యమించడం జరుగుతుందని ఉద్యోగులలో సాటి ఉద్యోగులను వివక్షకు గురిచేయడం,వేధింపులకు గురిచేయడం,మహిళా ఉద్యోగులను వేధించే వారిని శిక్షించేలా ఉద్యమ పోరాటం చేస్తామని ఉద్యోగులంతా ఐకమత్యంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కూచిపూడి చంద్రశేఖర్,డా?స్వాతి,సి హెచ్ ఓ చంద్రశేఖర్,నరేష్ ,రామయ్య,కిరణ్ కుమార్,నర్శిరెడ్డి,శ్రీకాంత్, రాజ్యలక్ష్మీ,సెయింట్ ఫిలోమినాస్ స్కూల్ ఛైర్మన్ కె.పి.జయన్ తదితరులు పాల్గొని పుల్లగూర సురేష్ ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## రోడ్డు సమస్యపై కలెక్టరును కలిసిన తోట



భీమవరం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం టూ టౌన్ లోని బలుసుమూడి డాన్ బాస్కోఇంగ్లీష్ మీడియంస్కూల్ రామాలయంవద్ద నుండి ఆదిత్య జూనియర్ కాలేజీ మునిసిపల్ సరిహద్దు వరకు కొమరాడరోడ్డు, మురుగునీటి డ్రైనేజీలను పునర్నిర్మించాలని కోరుతూ మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా తెదేపా అధ్యక్షురాలు, మాజీఎంపీ తోట సీతారామలక్ష్మి స్థానికులతో కలిసి స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ స్థానిక టూ టౌన్ లోని కొమరాడరోడ్డు మరియు డ్రైను పూర్తిగా శిథిలమై వర్షపునీరు, మురుగునీరు రోడ్డు గుంతలలో నిల్వ ఉండి బురద, దుర్వాసన, దోమల బెడదతో స్థానిక ప్రజలు డెంగ్యూ ఇతర రోగాలతో అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఆ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు, రవాణా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న దృష్ట్యా అధికారులు తక్షణమే స్పందించి రోడ్డును, డ్రైనేజీను పునర్నిర్మించాలని కోరుతూ కలెక్టరుకు వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు.

## దగ్ధమైన షాపునకు రూ.30వేల ఆర్థిక సహాయం

**అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కలెక్టర్ శివ శంకర్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 25 (ప్రజా పాలన ప్రతినిధి)నరసరావుపేట పట్టణంలోని మార్కెట్ సెంటర్ నందు సోమవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతెటి , ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారిని పరామర్శించారు. దగ్ధమైన ప్రతి దుకాణం వద్దకు వెళ్లి లోపలున్న సరకు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ దీపావళి పండుగ రోజున ఇటువంటి అగ్ని ప్రమాదం జరగటం చాలా దురదృష్టకరం అని అన్నారు. 12 షాపులు పూర్తిగా, 4 తోపుడు బండ్లు పూర్తిగా కాలిపోయాయని , మానవతా దృకృదంతో షాపుకు 30వేల రూపాయలు ఆర్ధిక సహాయం చేస్తున్నాం అని అన్నారు. ప్రమాదంపై విచారణ చేస్తున్నాం మని అన్నారు. ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రమాదం పై విచారణ చేస్తున్నాం ,తాత్కాలికంగా ఆర్ధిక సహాయం కింద 3 తోపుడు బండ్లను, షాపు కు ముప్పైవేల రూపాయలు ఇస్తున్నాం మని అన్నారు . విచారణ తరువాత ప్రబుత్వం నుండి ఆర్ధిక సహాయం కోసం అందిస్తాం. 40లక్షలు రూపాయల ఆస్తినష్టం జరిగిందని అన్నారు. రాత్రి పూట అవ్వటంతో ప్రాణ నష్టం లేదని ,భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం మని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఫ్రెండ్స్ చేయూత



బాపట్ల జిల్లా ప్రజా పాలన అక్టోబర్. 25.బాపట్ల: పేదలను ఆదుకోవడంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలోని కాలవకట్టపై నివసిస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద కుటుంబమైన నక్క బుజ్జిమ్మ అనారోగ్యంతో ఉండి వైద్యశాలలో చికిత్స పొందుతూ రక్తం లేక ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చు నిమిత్తం బాయ్ తల్లి భర్తకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కాలవకట్ల పై నివసించే నక్క బుజ్జమ్మ కుటుంబానికి ఆధార్ కార్డు,రేషన్ కార్డు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. స్థానిక పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది ఇటువంటి పేదవారిని గుర్తించి అర్హులైన పేదలకు,బుజ్జిమ్మ కుటుంబానికి రేషన్ కార్డు,ఆధార్ కార్డు అందచేయాలని ఆయన కోరారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న బుజ్జమ్మకు తమ వంతు సహాయంగా అవసరమైతే మరల సహాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షులు బండ్రెడ్డి గోపి,ఉపాధ్యక్షులు మహబూబ్ సుభాని,రెడ్డి సుబ్బారావు,సంయుక్త కార్యదర్శి కిషోర్,సభ్యులు నర్రా గోపి,రామకోటి,నరాలశెట్టి నాగరాజు,దాసు తదితరులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరుమృతి




కంచికచర్ల అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి ద్విచక్ర వాహన కారు ఢీ కొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘట న మంగళవారం మిక్ కళాశాల వద్ద చోటు చేసుకుంది సేకరించి సమాచారం మేరకు కంచికచర్ల గ్రామానికి చెందిన నన్నపనేని వీర నారాయణ పేరకలపాడు మ లుపు వద్ద మంచినీరు తెచ్చుకునేందుకు జాతీయ ర హదారిపై వెళ్తూ విజయవాడ వైపు మలుపు తీసుకు నే క్రమంలో అదే రోడ్లు వెనుక వస్తున్న కారు వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో నన్నపనేని వీర నర సింహారావు అక్కడికక్కడే మృతి చందగా సమాచా రం తెలుసుకున్న హైవే మొబైల్ హెడ్ కానిస్టేబుల్ వెం కట్రావు సంఘటన స్థలాన్ని చేరుకొని స్థానిక ఎస్ఐ సు బ్రహ్మణ్యం కు సమాచారం అందజేయడంతో కేసు న మోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చిరు వ్యాపారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి...

**సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు విజ్ఞప్తి..**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 25 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రమాదవశాత్తు గత అర్ధరాత్రి నరసరావుపేట పట్నం లోనే ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్నటువంటి చిరు వ్యాపారుల సుమారు 15 షాపులు అగ్నికి ఆహుతి అయిన వి. తక్షణమే కమిషనర్ మల్నాడు జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తుంది గత కొన్ని సంవత్సరాలుగా బిడ్జి సెంటర్లో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ జీవనం గడుపుతున్నారు ప్రమాదవశాత్తు నష్టపోయినటువంటి చిరు వ్యాపారులకు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.... దీపావళి పండుగ సందర్భంగా చిరు వ్యాపారులు అనేక రకాల సరుకులను కొట్టులలో నిలవ ఉంచుకోవడం జరిగింది... రెక్కాడితే గాని డొక్క నిండని పరిస్థితి ఉందని అన్నారు. తగలబడిపోయినటువంటి కొట్టులను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారా0 బాబు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ , కార్యవర్గ సభ్యులు ఉప్పలపాటి రంగయ్య, చిన్న జాను, సైదా, పెద్ద సైదా , మనీ అంకమ్మరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు

మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
ఆంధ్ర ప్రదేశ్ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | ALLADI PUNNA RAO | 9440524478 | VIZAG-NORTH ASSEMBLY CONSTITUENCY |
| 2 | GURAJALA SRINIVAS | 9441503772 | BAPATLA ASSEMBLY CONSTITUENCY |
| 3 | GUDURU SEETHAMAHALAXMI | 9701488194 | VEMURU ASSEMBLY CONSTITUENCY |
| 4 | G.MANORANJAN | 9866377475 | VSP-SOUTH ASSEMBLY CONSTITUENCY |
| 5 | DR. PEDDAPALLI APPARAO | 9246616864 | CHODAVARAM ASSEMBLY CONSTITUENCY |
| 6 | DR. PM RAJU | 9948298328 | VIZAG- EAST ASSEMBLY CONSTITUENCY |
| 7 | N.SANDHYA | 7798832998 | BHIMLI ASSEMBLY CONSTITUENCY |
| 8 | VISWANATH.V | 7396969069 | NANDIGAMA ASSEMBLY CONSTITUENCY |
| 9 | P.VENKATA LAKSHMI | 7989397525 | CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY |
| 10 | SN.DR.M.VENKATESHWARA RAO | 9885111978 | VIZAG ASSEMBLY CONSTITUENCY |
| 11 | A. RAMADEVI | 9494153247 | PONNUR ASSEMBLY CONSTITUENCY |
| 12 | A.SREEDHAR | 9491664469 | TENALI ASSEMBLY CONSTITUENCY |
| 13 | I.SUBHAS CHANDRA BOSE | 8897415430 | ANAPARTHI ASSEMBLY CONSTITUENCY |
| 14 | PEDDAPALLI PARVATHI | 9246616864 | MADUGULA ASSEMBLY CONSTITUENCY |
| 15 | SMT. M SWARUPA RANI | 9948298328 | PENDURTHI ASSEMBLY CONSTITUENCY |
| 16 | K.VARAPRASADA RAO | 9440320562 | REPALLE ASSEMBLY CONSTITUENCY |
| 17 | Y.BHUPATHI RAO | 7893413727 | CHIRALA ASSEMBLY CONSTITUENCY |
| 18 | UNDAVALLI SRINIVASA RAO | 89853 63226 | ANNAKAPALLI ASSEMBLY CONSTITUENCY |
| 19 | P.PARAMASIVAN | 9440077239 | TIRUPATI ASSEMBLY CONSTITUENCY |
| 20 | M.RAJENDRA PRASAD | 99488 87983 | VIZAG - WEST ASSEMBLY CONSTITUENCY |

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 26, అక్టోబరు 2022

## రాజకీయ విన్యాసాలు- నిరర్థక వివాదాలు

తెలుగు రాష్ట్రాలలో భిన్న సమీకరణాల సంకేతాలు, రాజకీయ సందేహాలు పరిపరివిధాల పరిభ్రమిస్తున్నాయి. మీడియాలో, సోషల్ మీడియాలో విపరీతంగా చలామణి అయ్యే అంశాలలో ప్రజల వాస్తవ సమస్యలకూ వాటిలో సమాధానం వుండటం లేదు. పాలక పక్షాల ప్రచారాలు, ప్రభుత్వంలోకి రావాలనే ప్రతిపక్షాల ఆరాటాలే ప్రధాన భాగం ఆక్రమించడంతో విధానపరమైన దీర్ఘకాలిక అంశాలు మరుగున పడిపోతున్నాయి. జాతీయ పార్టీలూ అనేక ప్రాంతీయ పార్టీలైనా కూడా రాజ్యాంగ సైద్ధాంతిక కోణాలను పక్కన పెట్టేసి వచ్చే ఎన్నికలలో మనుగడ కోసమే తాపత్రయ పడుతున్నాయి. గతంలో తమ రాష్ట్రానికి, ప్రాంతానికి పరిమితమైన నేతలే పరిస్థితి తీవ్రత బట్టి జాతీయాంశాలు ముందుకు తేకతప్పని పరిస్థితి ఏర్పడింది. మరోవైపున జాతీయ స్థాయిలో చక్రం తిప్పామనే నేతలు కొందరు స్థానిక లెక్కల్లోనే సంచరిస్తున్నారు. జాతీయ పార్టీల నేతలే రెండు చోట్ల రెండు రకాలుగా మాట్లాడుతూ గందరగోళం పెంచుతున్నారు. వ్యక్తిగత దూషణలు పరాకాష్టకు చేరుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ చర్చలో పరస్పర ప్రభావం కూడా గతం కంటే ఎక్కువగా ముందుకొస్తోంది. ఈ మధ్యలో అటూ ఇటూ పార్టీలు మారే నేతల యాత్రలు ఎడతెగని ప్రహసనంగా తయారైనాయి. ప్రజా ఉద్యమాలు, ఉద్యోగ కార్మికులు గ్రామీణ ప్రజల పోరాటాలకు ఉద్యమాలపై పాలకుల నిర్బంధం, పాలక పార్టీల ఉపేక్షా భావనే కొనసాగుతున్నది. ఈ క్రమంలో ప్రస్ఫుటమవుతున్న రాజకీయ వైరుధ్యాలు, సామాజిక వైషమ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎ.పి లో ఎడతెగని రాజధాని సమస్యపై బాధిత రైతుల పాదయాత్రలూ, ప్రభుత్వ మద్దతుతో విశాఖ గర్జనల మధ్య ఉద్రిక్తతలు కొత్త చర్చకు దారితీశాయి. తెలంగాణలో మునుగోడు ఉపఎన్నిక రాజకీయ పునస్సమీకరణకు సంకేతమవుతుందని భావిస్తున్నారు. మునుగోడు లోనూ రాజకీయ ప్రత్యర్థుల ప్రచారాలు తీవ్ర భాషలోనే నడుస్తున్నాయి. విశాఖ గర్జన, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనవాణి నేపథ్యంలో జరిగిన పరిణామాలు ఇప్పటికే ప్రజాశక్తిలో ప్రస్తావనకు వచ్చాయి. ఆ సందర్భంగా విశాఖలో టిడిపి, బిజెపి ప్రధానంగా కలసి సంఘీభావం చెప్పాయి. అందుకు పోలీసులు, ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్పిన సిపిఎం...జన సైనికులు రాళ్లు వేయడాన్ని, ఆ పేరిట పలువురు అమాయకుల అరెస్టులను కూడా ఖండించింది. కేంద్రంలోని బిజెపి ఇటు అమరావతి విషయంలోనూ అటు విశాఖ ఉక్కుతో సహా ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్న తీరునూ ప్రస్తావించింది. విశేషమేమంటే జనసేన, టిడిపి ఎక్కడా బిజెపిపై విమర్శ లేకపోవడం. ఈ ఘటనల తర్వాత విజయవాడ వచ్చిన పవన్ కళ్యాణ్ తన ప్రసంగంలో చెప్పు చూపించి వైసిపి పై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడంతో మీడియాలో విపరీత ప్రచారం పొందింది. వైసిపి నాయకులు, మంత్రులు తనపై వ్యక్తిగత దూషణను తీవ్రంగా ఖండించే, ప్రతిఘటించే హక్కు ఆయనకు వుంది. అయితే చెప్పులు, తిట్లు, అభ్యంతరకరమైన ప్రతి సవాళ్లు, అందులోనూ మహిళలకు సంబంధించి పొరబాటు సంకేతాలిస్తాయని చెప్పక తప్పదు. ఆ తర్వాత ముఖ్యమంత్రి జగన్‌తో సహా ఇదే భాషలో మరింత తీవ్రంగా ప్రతిస్పందించడం వివాదాన్ని కొనసాగించడానికే కారణమవుతోంది. ఈ తగాదాల కన్నా పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యాఖ్యలు మరింత కీలకమైనవి. బిజెపి తనకు రోడ్ మ్యాప్ ఇవ్వలేదు గనక వ్యూహం మార్చుకోవలసి వస్తోందని ఆయనన్నారు. మతతత్వానికి, నిరంకుశ పోకడలకు మారుపేరైన బిజెపి ఎ.పి కి ప్రత్యేకంగా అన్యాయం చేస్తోందని అందరికీ తెలుసు. ఇదే పవన్ గతంలో ప్రత్యేక హోదాపై రౌండ్ టేబుల్ నడిపారు కూడా. హోదా ఎగ్గొట్టి కేంద్రం ఇస్తానన్న ప్రత్యేక ప్యాకేజిని పాచిపోయిన లడ్డూ అన్నారు. విశాఖలోనూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాట్లాడారు. అది కమ్యూనిస్టులతో కలసి వున్నప్పటి మాట. బిజెపితో జట్టు కట్టాక కేంద్రంపై ఆయన పూర్తిగా మౌనం దాల్చారు. బిజెపి తనను పూర్తిగా విస్మరిస్తున్నా ఉప ఎన్నికలలో వారికే మద్దతిచ్చారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి లేదా ఒప్పించి రాష్ట్రానికి ఒకటంటే ఒక సదుపాయం సాధించలేకపోయారు. ఇప్పుడు వ్యూహం మార్చుతున్నానంటూనే బిజెపి పైన మోడీ పైన పూర్తి గౌరవం వుందని తాము వారికి వ్యతిరేకం కాదని సెలవిచ్చారు. బిజెపికి విధేయపూర్వకమైన ఈ వ్యాఖ్యలు పవన్ మాటలను అతిగా అంచనా వేసేవారికి కనువిప్పు కలిగించాలి. జనసేన నాయకులు కూడా చర్చలలో తాము కలిసి వున్నామనే చెబుతున్నారు. బిజెపి ముఖ్య నేతలూ తమ పొత్తు కొనసాగుతుందని చెబుతున్నారు. 2019 ఎన్నికల ఓటమి తర్వాత మళ్లీ బిజెపికి దగ్గరవాలని తహతహ లాడుతున్న టిడిపి, జనసేనకు కూడా ఎప్పుడూ సంకేతాలు పంపుతూనే వుంది. ఈ సందర్భాన్ని వెంటనే ఉపయోగించుకుని రంగంలోకి దిగిన చంద్రబాబు పవన్‌కు సంఘీభావం చెప్పడమే గాక తాము ఉభయులం కలసి ఎ.పి లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం చేపడతామని ప్రకటించారు. బిజెపి నుంచి వామపక్షాల వరకూ ఒక తాటిపైకి తెస్తామని వారు చెబితే అదేదో నిజమైనట్టు కొన్ని మీడియా సంస్థలు విపరీతమైన హైప్ ఇచ్చాయి. చరిత్రే మారిపోతోందన్నంత మోతమోగించాయి. పవన్, చంద్రబాబు ఉభయులూ కూడా బిజెపి పేరెత్తక పోవడాన్ని మాత్రం ప్రశ్నించలేదు. సిపిఎం నాయకులు రాఘవులు, శ్రీనివాసరావు తదితరులు పవన్ మాటల్లోని డొల్లతనాన్ని ద్వంద్వత్వాన్ని సూటిగానే ప్రశ్నించారు. ప్రజా ఉద్యమాలపై నిర్బంధం, సమస్యలపై తప్పు నిర్ణయాలను ఖండించడంలో కలసి పాల్గొన్నా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అనే ఒక సిద్ధాంతరహితమైన రాజకీయ కూటమి కట్టడం జరిగేపని కాదని వారి మాటలు స్పష్టం చేశాయి. టిడిపి హయాంలోనూ ఉద్యమాలపై సాగిన నిర్బంధం కూడా గుర్తుచేసుకోవలసిందే. సిపిఐ కార్యదర్శి రామకృష్ణ ఈ కొత్త కూటమితో కలసి పని చేస్తామని అంటూనే బిజెపిపై పవన్ స్పష్టత ఇవ్వాలన్నారు. నిజానికి టిడిపి మరింత స్పష్టంగా బిజెపి మాట దాటవేస్తోంది. 2018లో వారి నుంచి విడిపోయి ధర్మయుద్ధం చేసిన చంద్రబాబు రాష్ట్రంలో తమ ప్రభుత్వం వచ్చేస్తే అంతా అయిపోయినట్టేనన్నట్టు మాట్లాడుతున్నారు. కేంద్రంపై తానుగా పోరాడని వైసిపి గతంలో మోడీపై చంద్రబాబు విమర్శలు గుర్తు చేస్తోంది. మొత్తంపైన ఇవి తాత్కాలిక రాజకీయావసరాల వ్యూహాలు తప్ప నిబద్ధ రాజకీయాలు కాజాలవు. తమాషా ఏమంటే పవన్‌ను నమ్మడానికి లేదని చెప్పే వాళ్లు టిడిపి శిబిరంలోనూ చాలామంది వున్నారు. అందువల్ల టిడిపి, జనసేన కలయికను పెద్ద మలుపుగా చెప్పడం వాస్తవికత అనిపించుకోదు. బిజెపి లోని టిడిపి, వైసిపి అనుకూల లాబీలు అటూ ఇటూ లాగుతున్నాయనే కథనాలున్నాయి. ప్రధాని మోడీ చంద్రబాబును దూరంగానే వుంచాలని భావిస్తున్నారని ఇప్పటికి ఆ పార్టీ వర్గాలు చెబుతున్నా ఎన్నికల ప్రకటన నాటి పరిస్థితినిబట్టి ఏదైనా తేలుతుంది. ఎంతో దూరంలో వున్న ఎన్నికల పొత్తులపై ఊహాగానాలు చేసే బదులు ప్రత్యేక హోదా, రెవెన్యూ లోటు, రాజధాని, పోలవరం, విశాఖ ఉక్కు వంటి అంశాలపై అందరూ కలసి పోరాడటం ముఖ్యం. ఇదే సమయంలో ఎ.పి లో జోడో యాత్రకు వచ్చిన రాహుల్ గాంధీ 2024 తర్వాత అవసరమైతే జగన్ సహాయం తీసుకోవడం గురించి ప్రశ్నించగా జవాబు దాటేశారు.

# నిబంధనలు అతిక్రమించిన ప్రైవేటు కళాశాలల పైచర్యలు చేపట్టలేరా?

**డా. యం. అఖిలమిత్ర- విద్యా పరిరక్షణ కమిటీ**

ఓ సమాజం ఆర్థికంగా నిలదొక్కు కోగలగాలి, లేదా అభివృద్ధి చెందాలి అంటే, విద్య అత్యవసరం. సిద్ధాంతాల ప్రకారం, అభివృద్ధి చెందిన దేశాల కంటే, పేద దేశాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయి. కారణం, అభివృద్ధి చెందిన దేశాలు ప్రయోగాత్మకంగా ఉపయోగించే విధానాలు. కానీ కొందరు ఆర్థిక వేత్తలు దీన్ని అంగీకరించరు, వారి దృష్టిలో" అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతూనే వుంటాయి, వాటికున్న వనరులలాంటివి. పేద దేశాలు పేద దేశాలు గానే వుండి పోతాయి వాటికున్న వనరులలాంటివి",. సమాజానికి చెందిన బలహీనతల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, కేవలం విద్య మాత్రమే మార్గం. విద్య యొక్క ముఖ్య ఉద్దేశం సమాజ నిర్మాణమే. దశాబ్ద కాలంలోవిద్య ని విస్మరించిన ప్రభుత్వం ఎక్కువగా ప్రైవేటు పరం చేసింది. ప్రభుత్వ కళాశాలల్లో విశ్వవిద్యాలయాల్లో విద్యనుఅభ్యసించే విద్యార్థులు ప్రైవేటు కళాశాలలతోపోల్చు కుంటే వెయ్యోవంతు కూడా ఉండరు. అత్యధికంగా విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్నారు. మరి వీరికి చదువు చెబుతున్న అధ్యాపకుల పరిస్థితి మరీ దుర్భరంగా ఉంది.రెండు తెలుగు రాష్ట్రాలలోప్రయివేటు అధ్యాపకుల బతుకు అగమ్యగోచరంగా తయారయింది. చాల కళాశాలల్లో అధ్యాపకులను పొమ్మనక పొగ పెడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా జీతాలు ఇవ్వని కళాశాలలు, పాఠాలు చెప్పించుకొని అడ్డమైన చాకిరీ చేయించుకొని అర్థ జీతంతో సరిపెట్టిన కళాశాలలు. కొన్ని కళాశాలల్లో పిహెచ్డి పూర్తీ కాలేదనికొందరిని ఇంటికి పంపారు, మరికొన్ని కళాశాలల్లో రాటిఫై కాలేదనిమరికొన్ని కళాశాలల్లో సీనియర్లకు జీతాలు ఎక్కువ ఇస్తున్నామనిఇంటికి పంపారు. మరి కొన్ని కళాశాలలు ఆరు నెలలు జీతాలు ఇవ్వక రాబోవు నెలల్లో జీతాలు ఇవ్వలేముమీ దారి మీరు చూసుకోండి అని హెడ్స్ ప్రిన్సిపాల్ తో మీటింగులు పెట్టి చెబుతున్నారు. అసంఘటిత రంగంలో ఉండే కార్మికుల కన్నా హీనమైన బతుకు. రోడ్డెక్కుదాంఅనుకుంటే రెక్కాడితే కానీ డొక్కాడని జీవితం. బోధన తప్ప వేరే పని తెలియని వైనం. ప్రభుత్వ అధ్యాపకుల అజమాయిషీ పెత్తనం భరించలేక ఉద్యోగం వొదులు కోలేక సతమతమవుతున్నారు. ఇప్పుడుసాంకేతిక విద్యలోఎక్కువ గామూక్స్ విధానం అవలంబించడం వలనఉపాధ్యాయులను తొలగిస్తున్నారు. ఆన్లైన్ కోర్సుల ద్వారావిద్యాభ్యాసంలోకంప్యూటర్లు,మొబైల్ ఫోన్లు, ట్యాబ్ద్వారా దేశంలోవిరివిగా ఉపయోగిస్తున్నారు. ఆన్-లైన్ విద్యఓ రకంగాదూరవిద్య. ఈ విధానంలో అభ్యసన , అవగాహనల కొరకు ఓ ప్రత్యేక అనుకూల స్థితి కలుగుతుంది. ఇది చాలా లాభదాయకంగానూ నిరూపింపబడింది. దీని నష్టాలు కూడా నేటి ప్రపంచం గమనిస్తూ ఉంది. విద్యార్థులలో పాఠశాలల పట్ల అనాసక్తి, ఉపాధ్యాయుల పట్ల అనాదరణ, విద్యా విధానం పట్ల సరియైన పట్టు లేకుండా పోతున్నది. భౌతికంగా అభ్యసన జరుగుతుంది కాని మానసికంగా విద్యాభ్యాసం జరగడం లేదు. విషయ సంగ్రహణజరుగుతున్నది గాని,విషయ పరిజ్ఞానంపెంపొందింప బడడంలేదు. విద్యలో ఇదే కీలకం, ఇదియే లోపిస్తున్నది. నిన్నమొన్నటి వరకు విద్యార్థులకు పాఠాలు నేర్పిన గురువులు నేడు పొట్టకూటి కోసం ప్రత్యామ్నాయ పనులకువెళ్లే పరిస్థితి. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల ఆగడాలకు అంతుమితము లేదు. భోధన నమ్ముకొని జీవనం సాగించిన వీరిని ఇప్పుడు తొలగించే పద్ధతివెతుకుతున్నాయి. దీనికి తోడు కాలేజీ యంత్రాంగం మొత్తం విద్య వ్యవస్థ బీజేపీ, టిఆరేస్, వైసిపి నాయకుల చేతుల్లోనే ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ కండువా కప్పి రంగంలోకి దూకుతున్నారు. వీరి ఆగడాలకు ముకుతాడు వేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, విద్య శాఖ మంత్రులు కళ్ళు మూసుకొని ఉన్నారు. గత ఎనిమిది సంవత్సరాలలో ఒక్కటంటే ఒక్క అధ్యాపక పోస్టుభర్తీ చేయలేదు. విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు లేక మూసివేతకు గురైనాయి. విశ్వవిద్యాలయాలలో కొలువులు భర్తీ చేద్దామన్న ఇంకిత జ్ఞానం అటు కేంద్ర ప్రభుత్వానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు లేకుండా పోయింది. కొన్ని విశ్వవిద్యాలయాల్లో కీలకమైన పరీక్షల విభాగం కాలేజీ అభివృద్ధి మండలి అన్నీ ఔట్సోర్సింగ్ ద్వారా నడుస్తున్నాయి. పరీక్షల మూల్యాంకణం, పేపర్ సెట్టింగ్ అన్నీ ప్రైవేటు వ్యక్తులచేతులలోఉంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఎంసెట్, నీట్ పరీక్షలు పేపర్ లీక్ చేసిన వారిపై ఏ చర్యలు తీసుకున్నారో తెలియదు. గతంలో కరోనా ప్రభావంతో వచ్చిన లాక్‌డౌన్‌లో సగం జీతం ఇచ్చి ఇప్పుడు ఇస్తాం అప్పుడిస్తాంఅని కల్లిబొల్లి మాటలతో తమ వృత్తిని వదిలి జీవనోపాధికోసం దొరికిన పనులువైపు మళ్లి జీవనోపాధి వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటుగా ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యాపకులు సంఘటితంగా ఆందోళన చేపట్టాలి. ప్రయివేట్ ఇంజినీరింగ్ మరియు ప్రొఫెషనల్ కాలేజి అధ్యాపకుల సంఘటితంగా ఉద్యమించాలి. సంవత్సరం నుంచి యాజమాన్యం జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాలలపై విశ్వవిద్యాలయ అధికారులు చర్యలకుఉపక్రమించాలి.. విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసస్తూ, జీతాలు చెల్లించకుండా లెక్చరర్ల జీవితాలతో ఆడుకుంటున్న కళాశాలకాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.అలాగే పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించి, ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ప్రశ్నిస్తే, ఉద్యోగం నుంచి తొలగించి కొత్తవారిని తీసుకుంటున్నారు. దీంతో కొంతమంది అధ్యాపకులు మనోవేదనకు గురై బాధపడుతున్నారు . తక్షణమే యాజమాన్యలు బకాయి జీతాలు చెల్లించి, అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, విశ్వవిద్యాలయఅధికారులు ఉన్నత విద్యాధికారులు చర్యలు చేపట్టకపోతేవీరి పైన క్రిమినల్ కేసులు పెట్టాలి. అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడానికి ఒక ఓబడ్సుమేన్‌ప్రతి విశ్వవిద్యాలయం నియమించి సత్వర చర్యలు చేపట్టాలి.

# నా ఉద్యోగం ఎక్కడ ?




ఆఖరికి దేశరక్షణ రంగాన్ని కూడా పణంగా పెట్టే అగ్నిపథ్ పథకాన్ని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. అన్నింటినీ ప్రైవేటుపరం చేసిన మోడీ ప్రభుత్వం చివరకు దేశాన్ని కాపాడాల్సిన దేశ రక్షణ వ్యవస్థను కూడా వదలడం లేదు. ఇప్పటికే రక్షణ శాఖలో గత రెండేళ్ళుగా నోటిఫికేషన్లు లేవు. దాదాపు లక్షకు పైగా ఉద్యోగాలు త్రివిధ దళాల్లో ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా వాటిని భర్తీ చేసి బిజెపి తన దేశభక్తిని చాటుకోవాలి.నా ఉద్యోగం ఎక్కడ ? అంటూ యువత దేశ పాలకులను ప్రశ్నించడానికి సిద్ధం అవుతోంది. నవంబరు 3న ఢిల్లీ వేదికగా వేలాదిమంది యువత ఢిల్లీలో గర్జించనుంది. మోడీ అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశ యువతకు హామీ ఇచ్చారు. యువత కూడా నమ్మి ఓట్లు వేసి రెండు సార్లు గెలిపించారు కూడా. మోడీ అధికారంలోకి వచ్చి ఇప్పటికి ఎనిదేళ్లు పూర్తయింది. ఆయన చెప్పిన లెక్క ప్రకారం ఇప్పటికే 16 కోట్ల ఉద్యోగాలు రావాలి. వచ్చాయా అంటే దీనికి మోడీనే సమాధానం చెప్పాలి. మేక్ ఇన్ ఇండియా నినాదం కాస్తా అదానీ ఇండియాగా, మేడిన్ ఇండియా నినాదం కాస్తా అంబానీ ఇండియాగా మారిపోయింది. కొత్త ఉద్యోగాలు రావడం సంగతి దేవుడెరుగు! ఉన్న ఉద్యోగాలు, ఉపాధి కూడా ఊడగొడుతున్నారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ శాఖల్లో దాదాపు 8.72 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించింది. కానీ ఎప్పుడు భర్తీ చేస్తారో మాత్రం ప్రకటించలేదు. సుప్రీం కోర్టులోనే 34 న్యాయమూర్తుల పోస్టులకుగాను 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దేశంలోని 25 హైకోర్టులలో 454 న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయంటేనే మన పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. ఇవికాకుండా బిఎస్ఎన్ఎల్, బ్యాంకింగ్, బీమా వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసేందుకు ఇందులో పని చేసే లక్షలాది ఉద్యోగస్తులను బలవంతంగా వాలంటరీ రిటైర్‌వెంట్ చేయించింది మోడీ ప్రభుత్వం.కేంద్ర ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలు అంటే కూడా చిన్న చూపే. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఒక్కసారి కూడా ఎస్సీ, ఎస్టీ, ఓబిసి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు. ఒకవైపు దళితులపై భౌతిక దాడులు చేస్తూ మరోవైపు రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోంది. 2022 జనవరి నాటికి 50,046 ఎస్సీ, ఎస్టీ, ఓబిసి బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తక్షణమే వాటిని భర్తీ చేయాలి. ఒకపక్క ప్రభుత్వ బ్యాంకులను దివాలా తీయించి మరోపక్క ప్రైవేటు బ్యాంకులను ప్రోత్సహిస్తున్నది. పార్లమెంటులో చెప్పిన లెక్కల ప్రకారం బ్యాంకింగ్‌లో 41,177 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను ఆపాలి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. దేశంలో భారత రైల్వే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తూ, ప్రభుత్వానికి ఆదాయం ఇస్తూ, ప్రజలకు తక్కువ ఖర్చుతో సేవ చేస్తున్న సంస్థ. దీని ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం పూనుకుంది. రెండు సంవత్సరాల క్రితం రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 1,03,769 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తే దాదాపు 1.20 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే రైల్వే ఉద్యోగం పట్ల యువతకు ఎంత ఆసక్తి ఉందో అర్థం చేసుకోవచ్చు. కానీ మోడీకి మాత్రం అర్థం కావడం లేదు. వాటిని భర్తీ చెయ్యకుండా అభ్యర్థుల దరఖాస్తు ఫీజులతో కాలం వెళ్లదీస్తున్నారు. దాదాపు 2 లక్షల 70 వేల ఉద్యోగాలు రైల్వేలో ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయాలి. భారత రైల్వేను కాపాడాలి. దేశంలోని అన్ని యూనివర్సిటీల్లో దాదాపు 40 శాతం శాతం పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పైగా ఇప్పుడు నూతన విద్యా విధానం-2020 (ఎన్ఇపి) పేరుతో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ బాధ్యత నుంచి తప్పించి పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్రీకరణ, వాణిజ్యీకరణ, కాషాయీకరణకు ప్రవేశ పత్రమే ఈ నూతన విద్యా విధానం-2020. తక్షణమే ఎన్ఇపిని రద్దు చేయాలి.మోడీ పుణ్యమా అని గత ఎనిమిదేళ్లుగా మన దేశంలో ఏ పని చేయ్యకుండా ఉన్నవి రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలే (స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్.ఎస్.సి), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్.ఆర్.బి), యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి), ఐబిపిఎస్). ఎనిమిదేళ్లుగా బాగా పని చేసినవి మాత్రం ఇ.డి, సిబిఐ మాత్రమే. గ్రామీణ పేదలకు తిండి పెట్టే నరేగ చట్టాన్ని రోజురోజుకు కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నది. నిధులు భారీగా తగ్గించింది. జిల్లాల సంఖ్య తగ్గించింది. యాంత్రీకరణ పెంచి వ్యవసాయ అనుసంధానం చేయాలని చూస్తోంది. నరేగ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. దీని పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి. యువతను పారిశ్రామికవేత్తలుగా చేస్తానని హామీ ఇచ్చారు మోడీ. దాని కోసం ముద్ర లోన్లు ప్రకటించారు. ఇందులో మూడు రకాల లోన్లు ఉన్నాయి (మొదటి రకం లోన్ రూ.50 వేల వరకు, రెండవ రకం లోన్ రూ.2 లక్షల వరకు, మూడవ రకం లోన్ రూ.7 లక్షల వరకు ఇస్తోంది). రూ.50 వేలతో పారిశ్రామిక వేత్తలుగా ఎలా మారిపోతారో మోడీనే చెప్పాలి. 2019 ఎన్నికల తర్వాత వీటిని కూడా అపేశారు. ఇప్పటి దాకా కోటి మందికి ఇచ్చామని కేంద్రం బుకాయిస్తున్నది. కానీ వాస్తవానికి ఇచ్చింది 62 లక్షల మందికే అని బ్యాంకు అధికారులు, ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఇవి కూడా బిజెపి కార్యకర్తలకే ఇచ్చినట్లు అనేక రాష్ట్రాల్లో ఫిర్యాదులు అందాయి కూడా. గంగవరం నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు అన్ని పోర్టులు అదానీవే.

ఆఖరికి దేశరక్షణ రంగాన్ని కూడా పణంగా పెట్టే అగ్నిపథ్ పథకాన్ని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. అన్నింటినీ ప్రైవేటుపరం చేసిన మోడీ ప్రభుత్వం చివరకు దేశాన్ని కాపాడాల్సిన దేశ రక్షణ వ్యవస్థను కూడా వదలడం లేదు. ఇప్పటికే రక్షణ శాఖలో గత రెండేళ్ళుగా నోటిఫికేషన్లు లేవు. దాదాపు లక్షకు పైగా ఉద్యోగాలు త్రివిధ దళాల్లో ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా వాటిని భర్తీ చేసి బిజెపి తన దేశభక్తిని చాటుకోవాలి.

## శ్రీ శివ సాయి క్షేత్రం లో అయ్యప్ప స్వామి దేవాలయం లో అన్నదాన కార్యక్రమం

కంచికచర్ల అక్టోబర్25.ప్రజాపాలనప్రతినిధి:కం చికచ ర్ల బైపాస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ శివసాయి క్షేత్రంలో ఆ లయ ధర్మకర్తలు గద్దె ప్రసాద్ పావని, మరియు అన్న దాన సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ శివసాయి క్షేత్రం లో అయ్యప్ప స్వామి దేవాలయం నందు ప్రతి యేటా అ లాగే ఈ సంవత్సరం కూడా 26-10-2021బుధవారం నుంచి కేరళ తాంత్రి తాంత్రిక శేష్ట బ్రహ్మ శ్రీ కె పద్మనా భన్ నంబూద్రి పప్పస్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాము జరుగుతుందని తెలిపారు.కావున అ య్యప్ప స్వాములు, గోవిందా స్వాములు ఆంజనేయ స్వాములు భవాని స్వాములు, తిరుపతమ్మ స్వాము లు దీక్ష పరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారుసద్ది సమయం మధ్యాహ్నం 12గంటల నుండి 2 గంటల వరకు, అన్నదాన కార్య క్రమానికి భక్తులు విరాళాలు ఇవ్వదలసిన వారు అన్న దాన సేవ సమితి, తాంత్రిక శేష్ట బ్రహ్మ శ్రీ కె పద్మనా భ న్ నంబూద్రి పప్పస్వామి వారిని కలిసి ఈ అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని కోరారు.

## 97 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట అక్టోబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి ప ట్ట ణంలోని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాత య్య ఆధ్వర్యంలో 97 రోజులుగా పేదలకు ఆహారాన్ని అందించే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో భా గంగా మంగళవారం కూడా అన్నార్తులకు అన్నదా నా న్ని ఏర్పాటు చేశారుఈ అన్నదాన కార్యక్రమాన్ని టీ డీపి జాతీయ కోశాధికారి%ఁ% మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రా జగోపాల్ తాతయ్య , మేక వెంకటేశ్వర్లు, పద్మనాభుని కుటుంబరావు,మైనేని రాధ క్రిష్ణా గారు, గెల్ల సుబ్బా రావు, అట్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో షేక్ షరీఫ్, మరెపల్లి శౌరి, గెల్లా వైకుంఠేశ్వరరావు, షేక్ అక్బర్, చెరుకూరి నాగ రాజు, మరియు ఎస్.ఎల్.టి స్టాప్ నారెడ్ల జయ్ రెడ్డి, మహంకాళి సుధాకర్, నాగుల్ మీరా, శేఖర్, రాజబా బు పాల్గొన్నారు

## ప్రతి ఒక్క విద్యార్థి తమకున్న దాంట్లో సంతోషంగా ఉండి తమకున్న నైపుణ్యాన్ని పెంచుకోవాలి



ప ల్నాడు జిల్లా. నరసరావు పేట. అక్టోబర్ 25 (ప్రజా పాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లా నరసరావు పేట పట్టణం లోని మున్సిపల్ అతిథిగృహం పక్కనున్న లూథరన్ అంధుల వసతిగృహన్ని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సతీమణి లక్ష్మి సోమవారం ఉదయం సందర్శించారు. అక్కడ చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించారు. పండుగ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు కలెక్టరు సతీమణి లక్ష్మి కి పండగ సు శుభాకాంక్షలు తెలిపారు. వసతి గృహంలో సంధ్య అనే అంధ విద్యార్థిని సాంకేతిక పరంగా నైపుణ్యంతో అద్భుతంగా పని చేస్తున్న తీరు చూసి మెచ్చుకున్నారు.అనంతరం విద్యార్థులతో పాటలు పాడించారు. ప్రతీ ఒక్కరూ తమకున్న దాంట్లో ఎప్పుడు సంతోషంగా జీవిస్తూ తమకున్న నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభా పాటవాలు చూసి తన్మయం చెందారు. వారిని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో లూథరన్ అంధుల పాఠశాల నిర్వాహకులు, వసతి గృహ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పనులలో నాణ్యతాలోపాలపై చర్యలు తప్పవు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలో జరుగుతు న్న అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఇందులో ఎటువంటి సందేహంలేదని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ డిఈ రాజారావు, ఏఈ నవ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో వెనుక నిర్మించిన రోడ్డు నిర్మాణానికి నాణ్యతా ప్రమాణాలు ఎందుకు పాటించలేదని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మునిసిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణకు ఫోన్ చేసి గతంలో మునిసిపల్ ఎంఈగా పనిచేసిన శ్రీకాంత్, డిఈ రాజారావు, ఏఈ నవ్యలకు వెంటనే షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నామని ఈ సమయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అప్పుడే అధికారులకు అటు ప్రజల్లో, ఇటు ప్రభుత్వంలో మంచిపేరు వస్తుందని సూచించారు. అధికారులు పనులపట్ల నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలోని11వ వార్డుకు సంబంధించి సుమారు రూ. 64 లక్షలతో చేపట్టనున్న పనులకు టెండరు ప్రక్రియ ముగిసిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. 11వ వార్డులో రూ 39 లక్షలతో డ్రైను, రూ 25 లక్షలతో రోడ్డును నిర్మిస్తామని ఆయన తెలిపారు.

## 20 లక్షల రూపాయల అంచనాతో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: మండ లపరిధిలో కేతవీరునిపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం, ప్రభుత్వం,గ్రా మ సచివాలయం పరిధిలోని గ్రామాల అభివృద్ధి కొర కు కేటాయించిన 20 లక్షల రూపాయల అంచనావ్య యంతో ప్రాధాన్యతా క్రమంలో గుర్తించినటువంటి ప లు అభివృద్ధి పనులక శాసనసభ్యులుడాక్టర్ మొండి తోక జగన్మోహనరావుశంకుస్థాపన చేశారు.ఈ సం ద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గత వారంలో కేతవీరునిపాడు గ్రామంలో పర్యటించడం జరిగిందని, ఆ సందర్భంలో గ్రామంలో గుర్తించిన టువంటి రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు వంటి అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయడం జరిగిందని, రానున్న కాలంలో జగ నన్న ప్రభుత్వంలో గ్రామల రూపురేఖలు మారిపో తా యని,ఇప్పటికే ప్రతి గ్రామనికి నూతన గ్రామ సచివాల య భవనాలు, హెల్త్ క్లినిక్ లు, రైతు భరోసా కేంద్రాలు పూర్తి చేశామని, వాటి ద్వారా ప్రజలకు సేవలు అం దించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కా ర్యక్రమంలో మండల ఎంపీపీ, గ్రామ సర్పంచ్, అధి కారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సువర్ణ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని రైతుపేట సచివాలయం పరిధిలోని పదో వా ర్డు నందు గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యు లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇం టికి వెళ్లి సంక్షేమ పథకాల క్యాలెండర్ ను అందజేస్తూ - ప్రభుత్వ పనితీరును వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర తి గడపలోను సంక్షేమం ఆ నందం వెల్లివిరస్తోందని ప్రజల ఆశీస్సులే ముఖ్య మం త్రి వైఎస్ జగనన్న బలం అని చెప్పారు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు , సంక్షేమ పథకాల పట్ల ప్రతి గడప లో 100% సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు ,ప్రతి ఇంటమహిళలుగడిచినమూడేళ్లలోమాఇంటికిరూ.లక్షల్లో లబ్ధి చేకూరిందని చెబుతున్నారన్నారు అవి నీతి కి తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అందిస్తు న్నామని , దాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పనికి మాలిన మాటలతో బురద చల్లుతున్నాయని మండి పడ్డారు , ప్రజలందరికీ అన్ని విధాలుగా మేలు చేస్తు న్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మనసారా దీవించా లని కోరారుఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ,ఏ ఈ , కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యులు, సచివాల య సిబ్బంది -వాలంటీర్లు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు పాల్గొన్నారు.

## పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అదే సీఎం జగన్ లక్ష్యం: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 25 (ప్రజా పాలన ప్రతినిధి): కాకాని గ్రామంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించామని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి అన్నారు.లినవరత్న పథకాల రూపశిల్పి, ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వరుసగా రెండో రోజు, ఆదివారం సాయంత్రం నరసరావుపేట మండలంలోని కాకాణి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి తో పాటు రానున్న రోజుల్లో వైసిపి అధికారంలోకి వచ్చాక చేయబోయే మేలును వివరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయలతో కాకాని గ్రామాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు సిసి రోడ్లు డ్రైనేజీలు వేసామని గ్రామంలో సచివాలయం హెల్త్ క్లినిక్ రైతు భరోసా కేంద్రం నిర్మించామని అన్నారు గ్రామంలో ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వాలంటీర్లు చాలా చక్కగా పనిచేస్తున్నారని అన్నారు గ్రామ సచివాలయాల వల్లనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు గ్రామంలో కుల మతాలకు అతీతంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలను అందించే సమయంలో పార్టీని చూడం కులమతాలను చూడకుండా అందరికీ లబ్ధి చేస్తున్నామని అన్నారు ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని అన్నారు రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం చేకూరుతుందని అన్నారు మళ్ళీ మళ్ళీ సీఎం జగన్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు నరసరావుపేటలో అత్యధిక మెజార్టీతో మళ్లీ విక్టరీ చేకూర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ ఎజార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి




పల్నాడు జిల్లా, నరసరావుపేట అక్టోబరు,25 :((ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిర్ణీత సమయంలో పూర్తిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి జిల్లా అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం మున్సిపల్ అతిథి గృహంలో ఎం.ఈ.ఓ లు, ఏ.పి.ఎం లతో ఓరియంటేషన్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి కార్యక్రమంలో ప్రధానంగా జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మఒడి, నాడు - నేడు, జగనన్న గోరుముద్ద, టాయిలెట్ మేనేజ్ మెంట్ ఫండ్, స్కూల్ మేనేజ్ మెంట్ ఫండ్ అంశాల పై సమీక్ష లో చర్చించారు. తొలుత ఎం.ఈ.ఓ లు, ఏ.పి. ఎం కేటాయించిన పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. నాడు - నేడు పనులు కు సంభందించి సీ.ఆర్.పి.లు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుల ను సమన్వయ పరుచుకొని పనులు వేగవంతం గా జరిగేలా చూడాలని సూచించారు. ఏ.పి.ఎం లకు సెర్ఫ్ విధులతో పాటు నాడు - నేడు పనులను ప్రభుత్వం విధులను కేటాయించడం జరిగిందన్నారు. ఎం.ఈ.ఓ, ఏ.పి.ఎం లకు సగం పనులను కేటాయించు కోవాలని, త ద్వారా ఇద్దరు మండల అధికారులకు అనుసంధానంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులకు నాడు - నేడు పనులను కేటాయిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదేశిచారు. పనులలో ఎక్కడా జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు జరిగేలా చూడాలని సూచించారు. తొలుత జిల్లా డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి బాలు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్యలు జిల్లా ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ లు, ఏ.పి.ఎం లకు నాడు - నేడు పనులకు సంబంధించి విధి,విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కు చెందిన మండల విద్యా శాఖ అధికారులు, (వెలుగు ప్రాజెక్ట్)సెర్ఫ్ కు చెందిన ఏ.పి.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వలంధర రేవులో పూడిక తొలగింపు



నరసాపురం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :కార్తీకమాసం సందర్భంగా గోదావరి నదిలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా స్థానిక వలంధర రేవులో పూడికపోయిన మట్టిని మునిసిపల్ సిబ్బంది మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ మాట్లాడుతూ కార్తీక మాసంలో గోదావరి నదిలో స్నానమాచరించేందుకు భక్తులు, అయ్యప్ప స్వాములు, భవానీలు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో పుణ్యస్నానాలు చేసేందుకు వారికి ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఇటీవల సంభవించిన వరదల కారణంగా స్నానాల రేవులో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్నామని నదిలో నీరు తక్కువగా సమయంలో భక్తుల స్నానాలకు ఇబ్బందులు కలగకుండా మోటార్ల ద్వారా జల్లు స్నానానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ బర్రి జయరాజు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తంటికొండ గ్రామంలో స్వచ్ఛభారత్ కరువాయే



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబరు 25: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో స్వచ్ఛభారత్ తుంగలో తొక్కుతున్న అధికారులు స్వచ్ఛ సంకల్పం పథకం పై ప్రభుత్వానికి చిన్న చూపు చూడడం తగదని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర అన్నారు. జనసేన పార్టీ తలపెట్టిన వన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని తంటికొండ గ్రామంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు పండ్ల మొక్కలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గగ్గులు పెట్టారు మా ఊరు పాఠం శెట్టి సూర్యచంద్ర తంటికొండ గ్రామంలో పర్యటిస్తూ గ్రామంలోని వీధులన్నీ చెత్త చెదారంతో, పనికిరాని వ్యర్థాలతో నిండిపోయి,ఆ వ్యర్థాలపై పందులు సంచరిస్తాం చూసి సూర్యచంద్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పల్లె ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి స్వచ్ఛ సంకల్పం పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఈ పథకం కింద పల్లెలు పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడంతో పల్లెలన్ని అశుభ్రంగా తయారయ్యాయి అన్నారు. దీనివల్ల డెంగ్యూ, కలరా, మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు.పల్లెలను పరిశుభ్రంగా తీర్చిదిద్ది స్వచ్ఛమైన గాలి, తగిన వాతావరణము కల్పించడం కోసం జనసేన పార్టీ మొక్కల పెంపకం చేపట్టింది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి అపరిశు భ్రంగా ఉన్న పల్లెల్లో చెత్తాచెదారాన్ని తొలగించి, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉంగరాల మణిరత్నం, దోసపాటి సుబ్బారావు, పదిలం మురళి తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదపై స్పందించండి

### పంచాయితీ ఈవో కి ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సూచన



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 25:తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో మండల కేంద్రం గోకవరం గ్రామంలో కోతుల బెడద పై ఆయా శాఖల అధికారులు స్పందించాలని, గోకవరం ఎంపీపీ సుంకర శ్రీ వల్లి వీరబాబు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గంలో మిగిలిన మండలాలతో పోలిస్తే గోకవరం మండలంలో ప్రధానంగా గోకవరం గ్రామంలో కోతుల బెడద వల్ల నిత్యం ప్రజల అవస్థలు ఎదుర్కొంటున్నారని,ఇటీవలి కాలంలో ఎంతోమంది గాయాలపాలయ్యి కొన్ని సమయాల్లో ప్రాణాపాయ స్థితిలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గోకవరం పంచాయితీ ఈవో, సిబ్బంది అటవీ శాఖ అధికారుల సమన్వయంతో కోతులను అటవీ ప్రాంతానికి సురక్షితంగా తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై పంచాయతీ సిబ్బంది, తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ఆటవీశాఖాధికారులను,ఇతర అధికారులను సంప్రదించాలన్న మేము మీకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని సమస్య పరిష్కారానికి కృషి చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుడివాడ ఆర్టీసీ డిపోలో పూర్తిస్థాయిలో ఫిట్నెస్ తనిఖీలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 25: తనిఖీలు నిర్వహించిన తర్వాతే డిపో నుండి బస్సు సర్వీసులను బయటకు పంపించడం జరుగుతుందని గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజేష్ తెలిపారు.గుడివాడ ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ రాజేష్ మీడియాతో మాట్లాడుతూ గుడివాడ డిపోలో 100 బస్సులు గుడివాడ నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణించడం జరుగుతుందని స్పేర్ గా నాలుగు బస్సులను అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. బస్సు సర్వీస్ ప్రారంభమయ్యే ముందు పూర్తిస్థాయిలో మెకానిక్ మరియు మెకానిక్ సూపర్వైజర్స్ బస్సును పూర్తిస్థాయిలో తనిఖీ చేయడం జరుగుతుందని, ఫిట్నెస్ తనిఖీలు పూర్తయిన తర్వాతే బస్సు సర్వీసులను బయటికి పంపడం జరుగుతుందని, ప్రజలు అపోహలు విడనాడి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని మేనేజర్ రాజేష్ సూచించారు.

# గడప వద్దకే సుపరిపాలన, సంక్షేమం: అంబటి రాంబాబు



ఇనిమెట్ల (రాజుపాలెం): ప్రజాపాలన సుపరిపాలన, పారదర్శక సంక్షేమం, వైద్యం గడప వద్దకే అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జలవనరులశాఖా మాత్యులు అంబటి రాంబాబులి పేర్కొన్నారు .మంగళవారం రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ ( రెండవ రోజు) ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఇనిమెట్ల సచివాలయం పరిధిలో గత మూడేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ముఖ్య జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా రూ. 8.62 కోట్ల సంక్షేమ సాయం గ్రామంలొ 3131 మంది లబ్ది దారులకు అందిందని ఆయన వివరించారు.

**పారదర్శక సంక్షేమం**

రైతు భరోసా ద్వారా 642 మందికి రూ. 2.03 కోట్లు, అమ్మఒడి ద్వారా 417 మందికి రూ. 1.08 కోట్లు, వైఎస్ఆర్ చేయూత ద్వారా 209 మందికి రూ. 64.31 లక్షలు,జగనన్న తోడు ద్వారా 45 మందికి రూ. 4.5 లక్షలు, వైఎస్ఆర్ ఆసరా ద్వారా 518 మందికి రూ. 59.83 లక్షలు ,డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 774మందికి రూ. 6.77లక్షలు,. క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా 95 మందికి రూ. 2.71లక్షలు, కాపు నేస్తం ద్వారా 26 మందికి 6.30 లక్షలు, .వాహన మిత్ర ద్వారా 31 మందికి రూ. 6. 00 లక్షలు, .విద్యా దీవెన ద్వారా 268 మందికి రూ. 72.37 లక్షలు, వసతి దీవెన ద్వారా 164 మందికి రూ. 19.65 లక్షలు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 459 మందికి 3.13 కోట్లు, సంక్షేమ సాయం అందిందని తెలిపారు.


**రూ. 2.50 కోట్లతో శాశ్వత వనరుల కల్పన**

నాడు నేడు పథకం రెండో విడత ద్వారా స్కూల్ అభివృద్ధికి రూ. 23లక్షలు, 14 వ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్ల పనులకు గాను రూ 12.00 లక్షలు పనులు 15 వ ఆర్థిక సంవత్సరంలో మురుగు కాల్వల నిర్మాణ పనులకు గాను రూ 10.90 లక్షలు పనులు ,గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా సచివాలయం,ఆర్బికే, మిల్క్ యూనిట్ ల భవన నిర్మాణాలకు కి రూ. 81.30 లక్షలు మంజూరయ్యాయి. నాడు నేడు పథకం ద్వారా రెండో విడతలో రూ 1.18 కోట్లు మంజూరయ్యాయి, పనులు జరుగుచున్నాయని వివరించారు.

**676 కుటుంబాల సందర్శన**

రెండు రోజులు పాటు గ్రామమంలో పర్యటించి 676 కుటుంబాలను సందర్శించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలను గురించి ఆరా తీశారు. సంతృప్తికర స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు స్పష్టంగా పేర్కొనడంతో అంబటి సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. స్థానికులు పేర్కొన్న సమస్యలను ఆలకించి సచివాలయానికి వచ్చే రూ. 20 లక్షల నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు చేసి, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గడపగడపలో వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు ఎంపీపీ తేలుకుంట్ల రాజేశ్వరి, సర్పంచ్ నూరు భాషా సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీ షేక్ మహబూబ్ సుభాని, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, బండికల్లు శ్రీను, తోట లక్ష్మీనారాయణ ,ఎంపీడీవో తలువుల శ్రీనివాసరావు,, తహశీల్దార్ శివారెడ్డి, సచివాలయ కార్యదర్శి మహంకాళమ్మ, సచివాలయ సిబ్బంది, స్థానిక పెద్దలు, ఇతర గ్రామాల సర్పంచులు, వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

## పది కంప్యూటర్లు, కుర్చీలు వితరణ



నూజివీడు అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి): నూజివీడు నియోజకవర్గంలో పేద కుటుంబాలు, పేద విద్యార్థుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేయడానికి ఎల్లవేళలా ముందుంటానని ప్రముఖ పారిశ్రామికవేత్త, నియోజకవర్గ టిడిపి టికెట్ ఆశావాహులు పర్వతమైన గంగాధర్ (పండు) అన్నారు. నూజివీడు పట్టణం ఎంప్లాయిస్ కాలనీలోని శ్రీ మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు సుమారు 4.50 లక్షల రూపాయల విలువ చేసే పది కంప్యూటర్లు, కుర్చీలను పర్వతనేని గంగాధర్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా తాను ప్రణాళికలతో ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. ముందుగా తన స్వగ్రామమైన చింతలవల్లి గ్రామపంచాయతీ శివారు గోగులంపాడు లోని బీసీ కాలనీలో ప్రధాన రహదారి నిర్మాణం, మాజీ మంత్రి పాలడుగు వెంకటరావు ప్రారంభించిన కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయడం ఒక ఉదాహరణగా తెలిపారు. రాజకీయం అనే అంశాన్ని పక్కన పెట్టి పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి, పేద విద్యార్థుల చదువు కోసం తాపత్రయ పడుతున్నట్లు వివరించారు. నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, టిడిపి నేత అక్కినేని చందు, టిడిపి పట్టణ అధ్యక్షుడు మలిశెట్టి జగదీష్, అన్నే నాని, పసుపులేటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్లో నర్సు పై అత్యాచారం... ఖండించిన వైద్యులు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 25: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం జి.కొత్తపల్లి పి.హెచ్.సి నందు వైద్య సిబ్బంది ఈ నెల 21 వ తేదీన చతీస్ గఢ్ రాష్ట్రములోని మనేంద్రగఢ్ చిర్మిని భరత్ పూర్ నందునూతనంగా ఏర్పాటు చేసిన "హెల్త్ సెంటర్" నందు ఒక నర్స్ పై మైనర్ తో సహా నలుగురు అత్యాచారానికి పాల్పడ్డారని విధులలో ఉన్న ఉద్యోగి పై ఈ విధమైన చర్య అమానుషమని వీరిని వెంటనే శిక్షించాలని ఖండించారు. ఈ నిరసన కార్యక్రమాలురాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రి లలోజరుగు చున్నాయని,ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ.మేరీ కృప, ఎమ్ పి.హెచ్.ఈ.ఓ వై.యెస్.రాయుడు హెచ్.వి.అరుణోనమ్మ హెల్త్ అసిస్టెంట్లు శ్రీను,పవన్,రమణ,అప్పారావు ,ఏ.ఏన్.ఎమ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశయాలకు అనుకూలంగా రైతు భరోసా వాలంటీర్లు పనిచేయాలి

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :ఆనందపురం మండలం లొ శనివారం నాడు వ్యవసాయ కార్యాలయం నందు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాల వాలంటీర్లు అందరూ పని చేయాలి అని వ్యవసాయ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ బి .విజయ్ ప్రసాద్ గారు ఆదేశించారు. ఆనందపురం మండలంలో 18 ఆర్ బి కే లు మరియు భీమిలి మండలం లో 13 ఆర్ బి కే లు రైతు భరోసా కేంద్రాలు వాలంటీర్లు కు విధులు భాద్యతలు గురించి ఆనందపురం వ్యవసాయ కార్యాలయం లో అవగాహన కల్పించారు . సచివాలయయాలకు అనుసంధానంగా పని చేస్తున్న పాత వాలంటీర్ ల లో ఒకరిని రైతు భరోసా కేంద్రం కి వాలంటీర్ గా ప్రభుత్వం నియమించిందన్నారు. విత్తనాలు , ఎరువులు రైతులకు సరఫరా ,మరియు పంట నమోదు మరియు రైతు శిక్షణ కార్యక్రమాలు చేసే సమయంలో విలేజ్ అగ్రికల్చరల్/ హార్టికల్చరల్ అసిస్టెంట్ లకు సహాయకులుగా పని చేయాలి అన్నారు . గ్రామ పరిధిలో ఉన్న రైతుల అందరి యొక్క పూర్తి వివరాలు సేకరించి అందుబాటు లో ఉంచుకోవాలి అని , అలాగే పంట సాగు చేస్తున్న రైతులకు సాగు ధృవీకరణ పత్రం ద్వారా సంబంధిత బ్యాంక్ ల ద్వారా పంట రుణాలు పొందే విధానం ని , కౌలు రైతులు 5 చొప్పున గ్రూపు గా ఏర్పాటు చేసి లోన్ పొందవచ్చు అని , అలాగే పంట సీజన్ అనంతరం ప్రోక్యూర్మెంట్ సమయం లో రైతులకు ,రైతు భరోసా సిబ్బందికి సహాయకుడు గా పని చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో భీమిలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి. విజయ్ ప్రసాద్ ,ఆనందపురం మండల వ్యవసాయ అధికారిని సి హెచ్ సంధ్య రత్న ప్రభ , భీమిలి మండల వ్యవసాయ అధికారిని బి .శివ కోమలి ,పాల్గొన్నారు .

## సుందరమ్మ సత్రం భూమిని ఆక్రమించిన భూ కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చేయాలి: బాదంపూడి బాబురావు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబరు 25: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో సుమారు 89 ఎకరాల సుందరమ్మ సత్రం భూమిని అక్కడ ఉన్న భూస్వాములు రాజకీయ,ఆర్థిక, సామాజిక అండదండలతో అక్రమంగా అనుభవిస్తున్నా భూ కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలని గ్రామంలో మంగళవారం నాడు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాదంపూడి బాబురావు మాట్లాడుతూ ఈ ఆక్రమణ విషయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,ఈ విషయంపై జిల్లా సర్వేయర్ తో సర్వే చేయించాలని, సుమారు 68 సంవత్సరాల నుండి అక్రమంగా అనుభవిస్తున్న భూమిపై 10 కోట్ల ఆదాయాన్ని రికవరీ చేయాలని, అలాగే భూస్వాములకు దన్ను కాస్తున్న ఎండోమెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ ఈ విషయం పై స్పందించి త్వరలోనే ఈ భూమిని బహిరంగ వేలం పాట నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటివరకు పాటలు నిర్వహించకుండా లేదు ఎండోమెంట్ అధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. డిప్యూటీ కమిషనర్ చేసిన విచారణ భూస్వాములకు సపోర్టుగా ఉందని, ఈ విచారణ తప్పు అని ఆయన తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ ధర్మాదాయ భూములు పాటలు పెడుతున్నప్పుడు ఈ భూములకే పాటలు ఎందుకు లేవని ఆయన ప్రశ్నించారు. ఈ భూమి ఉన్న గ్రామాన్ని ఏజెన్సీ ప్రాంతంగా పరిగణించి తప్పుడు రికార్డులు రాశారు. అసలు ఆ గ్రామమే ఏజెన్సీ గ్రామం కాదని ఆయన తెలిపారు. ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధి భూస్వాములకు అండదండలుగా ఉంటూ భూస్వాములకు కొమ్ము కాస్తున్నాడంటే భూస్వాములు ఎంత ఆర్థిక పలుకుబడి తో ఉన్నారు తెలుసుకోవాలని తెలిపారు. తక్షణమే సుందరమ్మ సత్రం భూమిని ఆక్రమించుకొని దౌర్జన్యంగా అనుభవిస్తున్న భూ కబ్జాదారులపై కేసులు నమోదు చేసి,అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, గ్రామస్తులు గోలి ముసలయ్య, కత్తులు వెంకటేశులు ,రవణ, శ్రీకాంత్ ,అప్పలరాజు, ముసలయ్య , పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్

**40 మోటార్ సైకిళ్ళు స్వాధీనం డీసీపీ మేరీ ప్రశాంతి**



జగ్గయ్యపేట అక్టోబర్ 25ప్రజాపాలన ప్రతినిధి:పట్టణ శివారు ప్రాంతం ఆటో నగర్ వద్ద చిల్లకల్లు పోలీసులు తనిఖీలు చేస్తుండగాజల్సాలకు డబ్బులు లేక మోట ర్ సైకిల్ లు దొంగతనం చేసి అమ్ముకొని వచ్చిన డ బ్బును జల్సా లకు వాడుకొంటున్నట్లు ఆ క్రమంలో ముక్త్యాల శివాలయం వద్ద ఒక మోటార్ సైకిల్ ను దొంగతనం చేసి కె అగ్రహారం సమీపంలో పాడుబడిన ప్యాక్టరి వెనుకాల దాచి అమ్ముకొనడానికి వెళు న్నట్లు చెప్పగా, సదరు ఆ మోటర్ సైకిల్ చిల్లకల్లు పోలీస్ స్టే షన్ లో దొంగిలించిన బడిన మోటర్ సైకిల్ గా గుర్తిం చి, దానిని స్వాధీన పరచుకుని, ఇంకా ఎక్కడెక్కడా దొంగతనాలు చేసినారు అని విచారించగా ఆంధ్రా, తె లంగాణ ప్రాంతాలలో మోటార్ సైకిళ్ళ దొంగతనాల కు పాల్పడిన అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలు ముగ్గురు సత్తెనపల్లి కి, దొంగతనం చేసిన మోటర్ సైకి ల్ లు కొనుగోలు చేసిన ఒకరు నరసరావు పేటకుచెం దిన వ్యక్తి చిల్లకల్లు పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సబ్ డివిజన్ కు చెందినవి 11,చిల్లకల్లు పి ఎస్ పరిధిలో 3,జగ్గయ్యపేట 3వత్సవాయి 2,పెనుగం చిప్రోలు 2చందర్ల పాడు 1గుంటూరు జిల్లా 10,పల్నా డు జిల్లా 9ప్రకాశం జిల్లా 8,నల్గొండ జిల్లా 2 మోటర్ సైకిళ్ళు (కె అగ్రహారం సమీపంలో అట్టల ప్యా క్టరిలో దాచిన 19, నరసరావు పేట చెందిన వ్యక్తికి అమ్మిన సదరు 20)స్వాధీనం చేసుకున్న కేసు పూర్వాప రా లకు సంబంధించి వివరాలనుచిల్లకల్లు లోని జీవాల సంత ప్రదేశంలో ప్రెస్ మీట్ ను నిర్వహించారు. సిపి ఈ కేసులో ఏసిపి, సిఐ లకు అభినందనలు తెలిపారు అని తెలియ చేస్తూ , చాకచక్యంగా వ్యవహరించి అ తి తక్కువ సమయంలో దొంగలను పట్టుకున్న ఎస్ ఐ చిన్నబాబు , సిసిఎస్ కానిస్టేబుళ్లు జాలయ్య, జ్యోతి కుమార్ లను మేచ్చుకుని వారికి రివార్డ్ లు అంద చేసిన డీసీపీ. ముద్దాయిల వద్ద నుంచి స్వాధీన పర చుకున్న వాహనాల విలువ సుమారు 25 లక్షలుఈ కార్యక్రమంలో ఏసిపి నాగేశ్వర రెడ్డి, సిఐ నాగమురళి, ఎస్.ఐ చిన్నబాబు, ఎస్.ఐ మహ లక్ష్మణుడు, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ లక్ష్మణ స్వామి, పోలిస్ సిబ్బంది పా ల్గొన్నారు

## రావులపాలెంలో ఆత్మగౌరవ పోరాటం.. ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి లొంగిపోలేదు: డా.బూసి వెంకటరావు.



అమలాపురం:అక్టోబర్25, ప్రజాపాలన ప్రతినిధి: రావులపాలెం కుట్ర కేసు బాధిత యువకులు ఎవరూ,ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి లొంగిపోలేదని విదశం ఐక్యవేదిక కన్వీనర్ డా.బూసి వెంకటరావు అన్నారు. రావులపాలెం ఆత్మగౌరవ పోరాట%శీ% కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం రావులపాలెం కుట్ర బాధితులతో కలిసి అమలాపురంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 5 న గోపాలపురంలో పేపరు ప్లేట్లపై అంబేద్కర్ బొమ్మను ముద్రించిన వ్యక్తి పై పిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్ కి వెళ్ళిన యువకులుపై పోలీసులు కుట్ర కేసు పెట్టారన్నారు. ఇది అక్రమ కేసు అని ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన హై కోర్టు కేసులో ఉన్న యువకులు పై కింది కోర్టు విధించిన నిర్బంధ షరతులు సడలించుతూ రెండు నెలల క్రితమే మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంఘాలు వీరి పోరాటానికి అండగా ఉన్నాయని మేము న్యాయ పోరాటంతో పాటు ప్రభుత్వం పై ఉద్యమ వత్తిడిని కొనసాగిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేసు మాకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉందని గమనించిన స్థానిక ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నాటకీయ ఎత్తుగడలతో తప్పుడు ప్రకటనలు ఇస్తూ గందరగోళం సృష్టి స్తున్నారని మండిపడ్డారు. బలహీనులను బెదిరించి, వంచించి ఇంటికి పిలిపించి అందరూ అతని ఇంటికి వచ్చారని ప్రకటించడం మరో మోస పూరిత మైన కుట్ర అన్నారు. అలుపెరగని రీతిలో ఆత్మ గౌరవ పోరాటం చేస్తున్న యువకులు అందరూ మీ ముందే ఉన్నారని కేసులో ఉన్న యువకులను మీడియా ముందు ప్రవేశపెట్టారు..వి ద సం ఐక్యవేదిక సలహా దారు వేమన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకటన ప్రభుత్వ కుట్రలో భాగమే నని వై సి పి సర్కారులో అక్రమ కేసు పై పశ్చాత్తాపం ఉంటే బేషరతుగా ప్రభుత్వం కేసు ఉపసంహరించుకోవాలని, అంబేద్కర్ ను అవమానించిన హొటల్ యజమానిని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బి.జోగేష్, బి ఎస్ పి నాయకులు గౌతమ్ అశోక్, కాంద్రు వెంకటేశ్వర్లు,గోపాల పురం,ర్యాలీ, పూజారిపాలెం కు చెందిన గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## నిర్మలమ్మ పర్యటన విజయవంతం చేయండి



నరసాపురం, అక్టోబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈనెల 27వ తేదీ గురువారం నరసాపురం మండలం పెదమైనవానిలంక గ్రామంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటనను విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పెదమైన వానిలంక గ్రామంలో నిర్మలా సీతారామన్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం పివిఆర్, ఇతర బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పులపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నియోజకవర్గంలోని దత్తత గ్రామాలైన తూర్పుతాళ్లు, పెదమైనవానిలంక గ్రామాలతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సెక్రటరీ బి.శ్రీనివాస వర్మ, జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, జిల్లా కార్యదర్శి గునిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు మునుకోటి వెంకటేశ్వరరావు, డాక్టర్ ఇలపుకుర్తి ప్రకాష్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గుడాల ఈశ్వర్ చంద్ర, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కంచర్ల నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మోరంపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు నిస్వార్ధంగా వ్యవహరించాలి:డాక్టర్ ముల్లర్




నందిగామ అక్టోబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: మండ ల పరిధిలోని సోమవారం గ్రామంలో యేసుక్రీస్తు ప్రా ర్థనా మందిరంనందు పాస్టర్ మోషే ఆధ్వర్యంలో ఏ టిపట్టు గ్రామాల పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమా వేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వి చ్చేసిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ మాట్లాడుతూ పాస్టర్స్ ఫె లోషిప్ కార్యవర్గ సభ్యులందరూ నిష్పక్షపాతంగా వ్య వహరించాలని, అన్ని డినామినేషన్ సంఘాలను ఐ క్యం చేయాలని, సేవకుల సమస్యలను సమైక్యతతో పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో కృ ష్ణా జిల్లా అధ్యక్షులు హనోకు జిల్లా ఉపాధ్యక్షులురాం బాబు ఏటుపట్టు గ్రామాల పాస్టర్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు జగదీష్, యేసు రాజు, మోషేతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వం



గుడివాడ ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 25 :గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే నాని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయిలో అందించేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే నాని అన్నారుగుడివాడ 17వ వార్డులో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు అంజుమన్ భవన్ వద్ద పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అధికార యంత్రాంగం, పార్టీ నేతలతో కలిసి వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే కొడాలి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు వీధుల్లో మంగళహారతులు, పూల మాలలతో స్థానికులు ఎమ్మెల్యే నానికి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రజల మరిన్ని అవసరాలను గుర్తించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కొడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, రూరల్ పార్టీ అధ్యక్షుడు మట్ట జాన్ విక్టర్, వైసిపి నాయకులు చుండూరి శేఖర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, బొర్ర రవి పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మదనగోపాలస్వామి గ్రామోత్సవం




చీరాల, అక్టోబర్ 25, ప్రజాపాలన : పేరాల శ్రీ రుక్మిణీసత్యభామ సమేత మదనగోపాలస్వామి దేవస్థానంలో, నరక చతుర్దశి, దీపావళి అమా వాస్య సందర్భంగా, రావులకొల్లు పరాంకుశం వెంకటరంగా చార్యులు, చెన్నకృష్ణమాచార్యులు ల సంయుక్త ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవాన్ని, అత్యంతఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బలరామ్ పర్యవేక్షణలో, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లు



చీరాల, అక్టోబర్ 25, ప్రజాపాలన : కార్తీక మాసంలో, సముద్ర స్నానాలకు వచ్చే, భక్తుల సౌకర్యార్థం, ఎమ్మెల్యే కరణం బలరామ్ స్వయంగా, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లను చేయించడంతో పాటు, స్వయంగా పనులను పర్యవేక్షించారు. కార్తీక మాసం సందర్భంగా, సముద్ర స్నానా లకు వచ్చే, భక్తుల సౌకర్యార్థం, చీరాల మండలం వాడరేవు, వేటపాలెం మండలం రామాపురం గ్రామాల్లోని, సముద్ర తీరంలో విద్యుత్ దీపా లంకరణ చేయనున్నారు. అందుకు అవసరమైన విద్యుత్ లైన్లను లాగేందుకు, సిమెంట్ విద్యుత్ స్థంబాలను పాతారు. పనులను చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పర్యవేక్షించారు. తొలుత ఎమ్మెల్యే బలరామ్, విద్యుత్ స్థంభాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి వెంట డిఎస్పి పి.శ్రీకాంత్, వేటపాలెం ఎలక్ట్రికల్ ఎడిఇ శ్రీనివాసులు, చీరాల ఎలక్ట్రికల్ ఎడిఇ శ్రీనివాసరావు, చీరాల ఎంపీడీవో నేతాజీ, అక్కాయిపాలెం మాజీసర్పంచ్ జంగిలి రామారావు, వాడరేవు మాజీసర్పంచ్ ఎరిపిల్లి రమణ, ఆవుల వెంకటేష్ (కొండలు), పిక్కి నారాయణ, మచ్చా సువార్త, అక్కల శ్రీనివాసరెడ్డి, ఐఆర్జి వెంకటేశ్వర్లు, చావలి వాసు, గవిని నారాయణ, అక్కాయి పాలెం పంచాయతీ సెక్రటరీ, వాడరేవు పంచాయతీ సెక్రెటరీలు, మరియు రామాపురం, వాడరేవు గ్రామ పెద్దలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూరిబా బాలికా విద్యాలయంలో రోటరీ దీపావళి వేడుకలు



చీరాల, అక్టోబర్ 25, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, దీపావళి పండుగను పురస్కరించుకుని, పాత బైపాస్ రోడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు, 225 మంది పేద విద్యార్థినులకు, దీపావళి టపాసులు, స్వీట్స్, హాట్, ఫ్రూట్స్, చేతి రుమాళ్లు, మంచి నీరు తెచ్చుకొనుటకు, 50 కూలింగ్ వాటర్‌బబుల్స్‌ను, రోటరీ క్లబ్ సభ్యుల ఆర్థిక సహకారంతో, పంపిణీ చేసి, వారితో కలిసి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డా.బాబూ రావు, వలివేటి మురళీకృష్ణ, బి. హేమంత్ కుమార్, యస్.వి. స్వామి, ఏ.జి.రాజన్, కె.శివ రంగనాయకులు, శ్రీరాం రమేష్ బాబు, జాగర్ల మూడి సురేష్, జి.వై.ప్రసాద్, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ సుభాషిణి, లలిత కుమారి, రోటరీ ప్రతినిధులు, ఇన్నర్ వీల్ సభ్యులు, టీచర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కార్తిక మాసం సందర్భంగా జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



బాపట్ల జిల్లా ప్రజాపాలన అక్టోబర్.25: భక్తులకు అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటన జరగకుండా పగడ్బందీగా బందోబస్తు నిర్వహించాలి జిల్లా ఎస్పీబాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ సమావేశ హాల్ నందు బాపట్ల మరియు చీరాల సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ మరియు బాపట్ల రూరల్, చీరాల రూరల్ పోలీస్ అధికారులతో కార్తిక మాసం సందర్భంగా బందోబస్తు ఏర్పాటులను మరియు భక్తులకి కల్పించ వలసిన భద్రత ఏర్పాట్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతున్న సూర్యలంక, ఓడరేవు ప్రాంతాలలోను సముద్ర తీరంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్షిస్తూ కార్తీక, మాసాన్ని పురస్కరించుకుని జిల్లా నుంచే కాక చుట్టుపక్క జిల్లాల నుండి యాత్రికులు సూర్యలంక, ఓడరేవు ప్రాంతాలలో పుణ్య స్నానాలు ఆచరించడానికి వస్తుంటారన్నారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సముద్రతీరాన్ని ప్రతి 50 మీటర్లని ఒక సెక్టార్ గా విభజించుకొని రోప్స్, లైఫ్ జాకెట్స్ ధరించిన పోలీస్ సిబ్బంది మరియు గజ ఈతగాళ్ళని ఉంచాలని, నిర్దిష్ట లోతును గుర్తించి ఆ ప్రదేశంలో దాటి ఎవరు లోపలికి వెళ్లకుండా సముద్రంలో గజ ఈతగాళ్ళని ఏర్పాటు చేయాలని, నిర్దిష్ట లోతులో బోట్ల ద్వారా పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని, ఎప్పటికప్పుడు ప్రజలను హ్యాండ్ మైక్ ల ద్వారా హెచ్చరిస్తూ ఉండాలని, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సూర్యలంకలో పదిమంది గజ ఈతగాళ్ళని ప్రస్తుతం వినియోగిస్తున్నామని, వారి సంఖ్యను మరింతగా పెంచాలని అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా సూచనలు చేయాలని, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులకు చేరవేయాలని సూచించారు. అదేవిధంగా పార్కింగ్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాపట్ల జిల్లా మొత్తం తూర్పు వైపున బంగాళాఖాతానికి ఆనుకొని విస్తరించి ఉన్నదని, ముఖ్య ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు మాత్రమే కాకుండా ఇంకా అనేక చోట్ల పవిత్ర స్నానాలను భక్తులు ఆచరిస్తారని ముఖ్యమైన ప్రదేశాలలో బందోబస్తు ఏర్పాటు మాత్రమే కాకుండా మిగతా ప్రాంతాల్లో పికెట్లు కూడా నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సంబంధిత అధికారులు వారి పరిధిలో చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి. మహేష్ , బాపట్ల సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఏ. శ్రీనివాసరావు, చీరాల సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీకాంత్, డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ జి.వేణు గోపాల రెడ్డి, బాపట్ల పి.కృష్ణయ్య, సూర్యలంక మెరైన్ ఇన్స్పెక్టర్ జి.సుబ్బారావు, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదమా.. హత్యా..!

## ముమ్మాటికీ హత్యే అంటున్న బాధితులు



రాజాపాలెం ప్రజాపాలన: ప్రమాదం జరిగితే వాడి ఖర్మ అనుకోవచ్చు.. అనారోగ్య కారణాలతో చనిపోతే ఇంతవరకే వాడికి ఉందని సర్దిచెప్పుకోవచ్చు.. కాని ఏ కారణం లేకుండా.. పక్కగా హత్య చేసి, మా కొడుకుని పొట్టనపెట్టుకున్నారంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన కోటనెమలిపురి గ్రామ వాలంటీర్ చంద్రశేఖరరెడ్డి ఉదాంతం పై కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బయటకు వెళ్దాం రమ్మని పిలవటంతో ఈ నెల 2వ తేదిన మా కుమారుడు స్నేహితులతో కలిసి వెళ్ళడం జరిగిందని అప్పటి నుండి దాదాపు 10 రోజుల వరకు మా కుమారుడి జాడ కోసం తిరగని స్థలం, చేయని ప్రయత్నం అంటూ ఏమిలేదని, ఎంత వరకు కూడా మా కుమారుడి ఆచూకి తెలియకపోవడంతో ఈ నెల 13 వ తేదిన పోలిస్టేషన్ లో పిర్యాదు చేశామన్నారు. వెంట బెట్టుకొని తీసుకొని వెళ్ళిన స్నేహితులు కూడా నోరుమెదపకపోవడంతో మేము మరంత ఆందోళనకు గురయ్యామని, మా కుమారుడి కి ఎవరితోనూ ఎటువంటి గొడవలు, తగాదాలు లేవని వెంట బెట్టుకొని తీసుకెళ్ళిన వాళ్ళే మా కుమారుడిని ఏదో చేసి ఉంటారని కుటుంబ సభ్యులు బలంగా చెప్తున్నారు. మా కుమారుడికి ఇద్దరు పిల్లలు, వాళ్ళు మా నాన్న ఏదని అడిగితే ఏం చెప్పాలో పాలుపోక, ఏం చేయాలో తెలియక కుమిలిపోతువ్మున్నామని కన్నీటిపర్యంతమవుతున్నారు.

**నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి**

మా కుమారుడి విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి విచారణ చేపట్టి, పోస్టుమార్టం నివేదికలో ఏముందో బాధిత కుటుంబ సభ్యులకు తెలియచేయాలని, కాల్ డేటా లో ఉన్న అనుమానితులను విచారించి, నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టి, రాజకీయాలకు అతీతంగా మాకు న్యాయం చేయవలసినదిగా విన్నవించుకుంటున్నామన్నారు.

**అసలేం జరిగింది..!**

ఈ నెల 13న చంద్రశేఖరరెడ్డి కనిపించటం లేదని పిర్యాదు చేసినా.. దర్యాప్తు చేశారా లేదా.. , చేస్తే బాదితులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు ఎందుకు?, 18వ తేది వరకు కేసు ఎందుకు నమోదు చేయలేదు?, 5 రోజుల వరకు కేసు నమోదు చేయకుండా తాత్సారం చేయడానికి గల కారణాలు ఏమిటి?, కేసు నమోదు అయిన 3వ రోజుకే మృతదేహం లభ్యం అయినట్లు చెబుతున్న పోలిసుల తీరుపై బాదిత కుటుంబ సభ్యులు ఆసహనంతో వున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు చెబుతున్న దానికి.. పోలీసుల వ్యవహారశైలి భిన్నంగా ఉండటంతో బాధితులకు న్యాయం జరిగేలాలేదని, దీని వెనుక ఎవరున్నారు.. అసలేం జరిగిందో తెలియాలని గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## తొమ్మిది బంగారు పథకాలను గెలుచుకున్న కాకినాడ డా"బి ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థినులు



కాకినాడ:అక్టోబర్ 25, ప్రజాపాలన ప్రతినిధి. ఈ నెల అక్టోబర్ 23 తేదిన ఒంగోలులో 20వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ లో పి.వెంకటాపురం డా బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,లో చదువుచున్నవిద్యార్థినులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైక్వాండో చాంపియన్ షిప్ పాల్గొన్ని. ఈ పోటీలలోఅంబేద్కర్ గురుకులం కాకినాడ విద్యార్థి నులువిజయం సాధించారు. వారు ఈ పోటీలలో తొమ్మిది బంగారు, ఆరు రజత, ఐదు కాంస్య పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ శ్రీమతి టి. సుశీల తెలియజేసారు. అలాగే ప్రిన్సిపాల్ శ్రీమతి టి.సుశీల మాట్లాడుతూ.. వీరందరూ డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు మంగళవారం మధ్యాహ్నం కళాశాలలో జరిగిన అభినందన సభలో విజేతలను అభినందించి, వారు సాధించిన మెడల్స్ ను సర్టిఫికేట్ లను ప్రిన్సిపాల్, సిబ్బంది చేతులమీదుగా బహుకరించి అభినందనలు తెలిపారు. వీరిని విజేతలుగా తీర్చిదిద్దిన కళాశాల పీడీ శ్రీమతి టి. శారద, పీ.ఈ.టీ శ్రీమతి పీ. పద్మ లను అలాగే వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కోచ్ లు శ్రీ బీ.రాధాకృష్ణ, జీ.మణికంఠ లకు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అధ్యాపకులు శ్రీమతి డీ.శశికళ, కె.మంగయ్యనాయుడు, బి.రామారావుఎన్. పెద్దిరాజు, ఎం.వీ.రమాకాంత్,ఎస్.వీవీలక్ష్మి,డీ.జె.ఎస్.వాణీ, ఎన్. వినతకుమారి,టీ.శారద, శిరీష, ఝాన్సీలక్ష్మీ,ఆర్.ఆదిలక్ష్మి, డీ.విజయజ్యోతి, తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

## 5కే రన్/ వాక్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 25. (ప్రజాపాలన ప్రతినిధి)అక్టోబర్ 29 వరల్డ్ స్ట్రోక్ డే ను పురస్కరించుకొని... పక్షవాతం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహాత్మా గాంధీ న్యూరో సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5కే రన్/ వాక్ పోస్టర్ ను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఇవాళ విడుదల చేయడం జరిగింది. 29 ఉదయం స్టేడియం నుంచి టౌన్ హాల్ వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే , ఎంపీ , పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ పాల్గొననున్నట్లు డా కరసాని శ్రీనివాస రెడ్డి తెలిపారు. పక్షవాతం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాలి అనే దృక్పథంతో తలపెట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. 7207720728, 9502304422 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కారసాని శ్రీనివాస్ రెడ్డి , ప్రదీప్ , జగన్మోహన్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , మరియు నాయకులు పాల్గొన్నారు.


## వేటపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

**రాత్రనక,పగలనక, అలుపెరుగక, గడపగడపకు వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి వెంకటేష్**



వేటపాలెం, అక్టోబర్ 25, ప్రజాపాలన : ప్రజల అభిమాన, ఆప్యాయతల నడుమ, రాత్రనకా.., పగలనకా.., అలుపెరుగక..., వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్నారు. వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయితీ పరిధిలో, నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి, ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుంది. ఆ ఖుమల్లి పేట లోని, ఆఖు మల్లమ్మ దేవస్థానంలో, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఉదయాన్నే ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ వెంట నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గడపగడపకు ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఎవరైనా పొరపాటున ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేని పక్షంలో, పథకాలు అందుకోవడంలో ఎదురైన సమస్యలను తెలుసుకుని, తక్షణ పరిష్కారమయ్యేలా, అధికారులతో అప్పటికప్పుడే అక్కడే మాట్లాడి, వాటిని పరిష్కరిస్తూ, గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శర్మ, డిఆర్‌డిఎ. ఎపియం. శ్రీనివాసులు, దేశాయిపేట మాజీ సర్పంచులు కట్టా గంగయ్య, లేళ్ల శ్రీధర్, మాజీ ఎంపిపి చల్లా జనార్దన్, వైసిపి నాయకులు బండికళ్ల నరేష్, బట్ట శ్రీనివాసరావు, దంతం మంతు, బొడ్డు సుబ్బారావు, కర్ణ ప్రసాద్, పిట్టు హనుమంతరెడ్డి, పాగనాటి సుధాకర్ రెడ్డి, బీమవరపు శ్రీనివాసరెడ్డి, నంగు ప్రభాకర్ రెడ్డి, అందే కృష్ణ, చీరాల మండల ఆర్‌బికె ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, వేటపాలెం ఆర్‌బికె ఛైర్మన్ పల్ల ప్రోలు శ్రీనివాసరావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పృధ్వి చంద్ర మోహన్, రామన్నపేట మాజీ సర్పంచి బట్ట లీలానందప్రసాద్, జిడుగు మస్తాన్, గవిని వెంకట్రావు, నంగు ప్రభాకర్ రెడ్డి, బొమ్మిడి నాగరాజు, ఆవుల అశోక్, సజ్జా చంద్రశేఖర్, తలారి శ్రీను, సాయిల వాసుదేవ, రొండా భరత్, షకీల్, కజ్జి, ఖాదర్, హౌలే, జమ్మి ప్రసాద్ రెడ్డి, రాఘవ, అందే కృష్ణ, కరణం మురళి కృష్ణ, ఆసాది అంకాళ రెడ్డి, మాజీ ఎంపిటిసి పృధ్వి ధనుంజయ, కావూరి బాలాకోటిరెడ్డి, వాడరేవు మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, రమేష్, యాతం క్రాంతి, వాసిమళ్ల బ్రదర్స్, బాంబే సురేష్, దేవర పల్లి నరేష్, గోసాల అశోక్, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, మించాల సాంబశివరావు, బత్తుల అనిల్ కుమార్, కోడూరి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

# దీపావళికి సమంత ఇచ్చిన సర్ ప్రైజ్ ఇదే..!




సమంత ప్రధాన పాత్రలో హరీష్.. హరి దర్శక ద్వయం దర్శకత్వంలో రూపొందిన యశోద సినిమా నవంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఈ సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించబోతుంది. యశోద సినిమా నుండి ఇటీవలే టీజర్ వచ్చింది. సినిమాలో సమంత ప్రెగ్నెంట్ గా కనిపించబోతున్నట్లుగా టీజర్ ను బట్టి క్లారిటీ ఇచ్చారు.సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ట్రైలర్ విడుదల కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నేడు దీపావళి సందర్భంగా సమంత తన యశోద సినిమా యొక్క ట్రైలర్ అప్డేట్ ను రివీల్ చేసింది. అక్టోబర్ 27వ తారీకున యశోద సినిమా యొక్క ట్రైలర్ ను విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు.ఉన్ని ముకుందన్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమా నేపథ్యం చాలా విభిన్నంగా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు టీజర్ తోనే తేల్చి చెప్పారు. సమంత రెగ్యులర్ కమర్షియల్ పాత్రలకు పూర్తి దూరంగా ఈ సినిమా లో కనిపించబోతున్నట్లుగా ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది.సమంత అభిమానులు టీజర్ చూసిన తర్వాత కొందరు నిరుత్సాహం వ్యక్తం చేశారు. సినిమా మొత్తం సమంతను ఇలాగే చూడాల్సి ఉంటుందా అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. కొందరు మాత్రం సమంత ను అన్ని రకాలుగా యశోద లో చూస్తామనే నమ్మకంతో ఉన్నారు. ట్రైలర్ విడుదల అయిన తర్వాత సినిమా పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ముగ్గురు భామల మధ్యలో మన్మధుడు!



బాలీవుడ్ దర్శక-నిర్మాత కరణ్ జోహార్ ర్యాపో గురించి చెప్పాల్సిన పనిలేదు. కొన్నేళ్లగా ఆయన బాలీవుడ్ కి తన సేవలు అందిస్తున్నాడు. సీనియర్ భామల నుంచి జూనియర్ భామల వరకూ ఎవరిపైనైనా? ఇట్టే జోక్ వేయగలడు. అలాగే సమర్ధించుకోగలడు. ఈ లాజిక్ లు బాలీవుడ్ లో ఆయన దగ్గర తప్ప ఇంకెవరి దగ్గర కనిపించవు.తనలో ఆ క్వాలిటీనే మిగతా వారి నుంచి కరణ్ ని వేరు చూస్తుంది. బాలీవుడ్ లో వ్యక్తిగతంగా అంతగా ఫేమస్ అయ్యాడంటే? ఇంకా చాలా సంగతులే ఉన్నాయి. అవన్నీ పక్కనబెడితే తాజాగా కరణ్ కెమెరాకి ఇచ్చిన ఫోజు చూస్తూ స్టన్ అవ్వాల్సిందే.నవ భామల మధ్యలో రసిక రాజాలా ఇదిగో ఇక్కడిలా నలిగిపోతున్నాడు. జాన్వీ వెనుక కరణ్ ఆయన వెనుక సారా అలీఖాన్..ఆమె వెనుక అనన్య పాండే ఇలా అందంగా ముస్తాబై ఫోజులిచ్చారు.దీపావళి సందర్భంగా చోటు చేసుకున్న సన్నివేశం ఇది. జాన్వీ...అనన్య పాండేలు అందమైన చీరలు ధరిస్తే....లెహంగాలో సారా మిరుమిట్లు గొలుపుతోంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. కరణ్ ని ఇలా చూసి అభిమానులు ఎవరి స్టైల్లో వారు కామెంట్లు పెడుతున్నారు. ముగ్గురు భామల మధ్య నవ మన్మధుడు అంటూ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.ఇదే మూవ్ మెంట్లో ముగ్గుర్ని ఒకేసారి తన టాక్ షోకి పిలిచి కరణ్ తనదైన శైలిలో ఇంటర్వ్యూ చూస్తే ఆకిక్కే వేరుగా ఉంటుంది. పోష్ గాల్స్ కాబట్టి సమాధానాలు కూడా అంతే పోష్ గా ఉంటాయి. ఇషాన్ కట్టర్- జాన్వీ-సారాల ఎఫైర్ సంగతులు బయటకు వస్తాయి.ఇక వృత్తి పరంగా ముగ్గురు బిజీగానే ఉన్నారు. జాన్వీ సౌత్ ఎంట్రీ ప్రయత్నాలు కూడా మొదలు పెట్టింది. ఎంట్రీ ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందని వినిపిస్తోంది. అలాగే క్లోజ్ ఫ్రెండ్ సారా అలీఖాన్ సైతం ఎంట్రీ ఇచ్చినా ఆశ్చర్య పోనవసరం లేదు. ఇక అనన్య పాండే ఇప్పటికే లైగర్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.

# హాలీవుడ్ అందాల తారతో మహానటి లాంటి సినిమా!




హాలీవుడ్ అందాల తార ఎంజెలీనా జోలి గురించి చెప్పాల్సిన పనిలేదు. అందం.. అభినయంతోనే హాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసిన బ్యూటీ. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించిన అందమది. నటిగా ఎంత ఫేమస్ అయిందో...వ్యక్తిగత వ్యహారల్లోనూ అంతకు మించి హాట్ టాపిక్ అవ్వడం అమ్మడి ప్రత్యేకత. ఇదంతా జోలీ వ్యక్తిగత వ్యహారమనుకోండి.ఇక మానవత్వంలో ఎంజెలీనా అంత గొప్ప మనసు మరో నటికి లేదేమో! అనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే? తనలో ఆ గొప్ప గుణం మిగతా మంది నుంచి వేరు చేస్తుంది. ఇప్పటికే తొమ్మిది మందిని దత్తత తీసుకుని వాళ్ల పోషణ...జీవితాల గురించి ఆలోచన చేస్తుంది. ఆ తొమ్మిది మందికి మంచి జీవితాలిచ్చి..ఉన్నత స్థానాల్లో చూడాలని ఆశపడుతుంది.ఇంకా ఛారిటీల పేరుతో ఎన్నో సేవాసంస్థలు నిర్వహిస్తుంది. తాజాగా ఎంజెలీనా కొత్త సినిమా షూట్ కి రెడీ అవుతోంది. ప్రముఖ గాయని మరియా కఖల్లాస్ బయోపిక్ ని తెరకెక్కించడానికి రంగం సిద్దమవుతోంది. ఈ బాధ్యతని ప్రఖ్యాత దర్శకుడు పబ్లా లారైన్ తీసుకున్నారు. ఇందులో మరియా గా ఎంజెలి నా కనిపించనుంది. మరియా టైటిల్ తో చిత్రాన్ని తెరకెక్కించనున్నారు.ఆమె వ్యక్తిగత జీవితం సాగిన తీరుతో పాటు..1970 లో చివరి రోజుల్లో పారిస్ లో ఆమె ఎలా బతింకింది అన్నది హైలైట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎంజెలినా ఆ పాత్ర గు రించి ఆసక్తికరంగా స్పందించింది. 'మరియాలాంటి గొప్ప వ్యక్తి జీవిత కథలో నటించడమంటే ఎంతో అదృష్టం ఉండాలి. ఇప్పుడా అవకాశం నాకు వచ్చింది. దీన్ని బాధ్యతగా భావిస్తున్నా. అమె జీవితంలో బయట ప్రపంచానికి తెలియని ఎన్నో విషమయాలున్నాయి. అవన్నీ బయటకు తీస్తున్నాం. ప్రతీ సన్నివేశం ఎంతో ఎమోషనల్ గా ఉంటుంది. అందరూ చూడాల్సిన గొప్ప సినిమా ఇది అని అన్నారు.మొత్తానికి హాలీవుడ్ లో కూడా మరో 'మహానటి' లాంటి గొప్ప సినిమాని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎంజెలీనా 'వితౌట్ బ్లడ్' సినిమాకి దర్శకత్వం వహిస్తుంది. దర్శకురాలిగా ఆమెకిది ఐదవ చిత్రం. అలాగే నటిగాను జోలీ బిజీగా ఉంది.

# చదరంగంలో ఆ ఇద్దరు దర్శకులు తాడో పేడో!





పరిశ్రమలో స్నేహం శత్రుత్వం చాలా సహజం. ఇక్కడ అప్పటివరకూ స్నేహితులుగా ఉన్నా కానీ క్రియేటివ్ డిఫరెన్సెస్ ఇద్దరినీ విడదీస్తుంటాయి. ఇంతకుముందే సల్మాన్ ఖాన్ - సాజిద్ నడియా వాలా మిత్రద్వయం క్రియేటివిటీ డిఫరెన్సెస్ కారణంగా ఒకరికొకరు విడిపోయారు. ఈ ఇద్దరి అనుబంధం దశాబ్దాల నాటిది. కానీ ఎవరి దారిలో వారు వెళ్లారు. అయితే ఇది కొద్దిరోజులు లేదా సంవత్సరాల వరకే. మళ్లీ ఏదైనా సినిమా కోసం కలిసేందుకు ఆస్కారం లేకపోలేదు. ఇకపోతే ఇలాంటి క్రియేటివ్ డిఫరెన్సెస్ తో చాలా జోడీలు టాలీవుడ్ లోను విడిపోయాయి. ఇంతకుముందు శ్రీనువైట్ల- కోన వెంకట్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ గురించి బ్రేకప్ గురించి తెలిసిన వ్యవహారమే. అలాగే మాస్ డైరెక్టర్ బోయపాటితో రచయిత కొరటాల శివ విభేధాలు విధితమే. సింహా సమయంలో సృజనాత్మక విభేదాల కారణంగా ఆ ఇద్దరు స్నేహితులు విడిపోయారు. అప్పటి నుండి ఇరు శిబిరాల మధ్య ఒక రకమైన పోరు కనిపిస్తోంది. ఎవరికి వారు ఎత్తుకు ఎదిగేందుకు ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నారు.కొరటాల శివకు కెరీర్ లో రెండు బిగ్గెస్ట్ హిట్ లు ఉన్నాయి. ఇది అతనికి అగ్ర దర్శకుడిగా ట్యాగ్ ని తెచ్చిపెట్టింది. ఇది వైరి (లేదా స్నేహితుడు) వర్గానికి ఇబ్బందికరం. అయితే ఆచార్య పరిశ్రమలో అతిపెద్ద డిజాస్టర్ గా నిలిచిపోవడంతో కొరటాల వెనకంజలో ఉన్నాడు. ఇక అఖండ వంటి బంపర్ హిట్ చిత్రంతో బోయపాటి రేసులో ముందుకు దూసుకొచ్చాడు.ఇప్పటికే అఖండ సూపర్ హిట్ కొట్టిన ఆయన ప్రస్తుతం రామ్ తో సినిమా చేస్తున్నాడు. ఇప్పుడు కొరటాల కెరీర్ లో అత్యల్ప దశలో ఉండగా బోయపాటి బెస్ట్ లో ఉన్నాడు. కొరటాలను తనదైన ఆటలో ఓడించేందుకు బోయపాటికి ఇదే సరైన సమయం. ఈ చిత్రం పాన్-ఇండియన్ చిత్రమని టాక్ వినిపిస్తోంది. తాత్కాలికంగా చ%=ఖుజూశీ%20 అని పేరు పెట్టారు. బోయపాటి సినిమాని సెన్సేషనల్ హిట్ చేయడానికి చాలా కష్టపడుతున్నాడు.అయితే కొరటాల శివ ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో అంతకుమించి ప్లాన్ చేస్తున్నాడు. ఇది కూడా పాన్ ఇండియన్ సినిమా అన్న టాక్ ఉంది. ఇప్పుడు తారక్ కోసం అతడు అమాంతం కాన్వాస్ మార్చేశాడు. ఆర్.ఆర్.ఆర్ లాంటి సెన్సేషనల్ హిట్ లో నటించిన ఎన్టీఆర్ ని మళ్లీ అదే రేంజులో ఆవిష్కరించేందుకు కొరటాల తీవ్రంగా శ్రమిస్తున్నాడని టాక్ ఉంది. అంటే బోయపాటికి కౌంటర్ వేసేందుకు కొరటాలకు కూడా ఆస్కారం ఉంది. ఇక్కడ ఎవరి ఆట ఎప్పుడు ఎలా సాగుతుందో ఊహించలేం. చదరంగంలో పావులు ఎట్నుంచి ఎటు కదులుతాయో కూడా గ్రహించలేం. నిచ్చెనలన్నీ ఎక్కేసినా చివరిలో పాము మింగితే కిందికి దిగిపోవాలి. లేదా పాము మింగేసిన తర్వాత కూడా ఒకే దెబ్బకు పది నిచ్చెనలు ఎక్కి గోల్ ని చేరుకున్న అదృష్టవంతులు ఉంటారు. మరి ఆ ఇద్దరూ ఏ జాబితాలో నిలుస్తారో వేచి చూడాలి.

# రాజుగారుకి పోటీగా ఆ ముగ్గురు?



టాలీవుడ్ బడా నిర్మాత దిల్ రాజ్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. బయ్యర్ గా మొదలై ..అటుపై డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చి అంచలంచెలుగా ఎదిగారు. అటుపై నిర్మాతగానే ఎంతో వేగంగా పైకెగిన దిగ్గజం. ఇదంతా ఒక్క రోజులో వచ్చిన సక్సెస్ కాదు. కొన్ని సంవత్సరాల పాటు శ్రమిస్తే దక్కిన విజయం. అందుకే నైజాం మార్కెట్ తని ఏకఛత్రాధిపత్యం తిప్పుతున్నారు.మార్కెట్ నే శాషిస్తున్నారు. కథని జడ్జ్ చేయడం దగ్గర నుంచి రిలీజ్ ..ఆ తర్వాత సక్సెస్..ఫెయిల్యూర్ అన్ని పక్కాగా జడ్జ్ చేయగల గొప్ప దిగ్గజం ఆయన. అల్లు అరవింద్..సురేష్ బాబు లాంటి మార్కెట్ నిపుణుల సరసన అనతి కాలంలోనే చేరారు? అంటే రాజుగారి సత్తాని తక్కువ చేయడానికి ఏమాత్రం ఛాన్స్ లేదు. ఆ రకంగా నైజాం సినిమా పంపిణీ లో ఇంత వరకూ ఆయనకు పోటీనే లేదు.పోటీగా వచ్చిన వాళ్లని పడగొట్టి నిలబడిని ఘనతత్వం ఆయన సొంతం. అయితే ఇప్పుడీయనకు పోటీగా ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నైజాంలో తన స్వంత డిస్ట్రిబ్యూషన్ కి రంగం సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి తెర వెనుక సీరియస్ గా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మైత్రీ మూవీస్ మరో రెండు సంస్థలతో కలిసి నైజాం మార్కెట్ పై కన్నేసిందని తెలుస్తోంది.ఇందులో సీడెడ్ కి చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ భాగస్వామిగా ఉన్నట్లు లీకులందతున్నాయి. ఈ ముగ్గురు ఏకమై రాజుగారిపై బిజినెస్ వ్యూహం పన్నుతున్నట్లు సమాచారం. మార్కెట్ నిపుణులు రంగంలోకి దించి నైజాంలో పట్టు సాధించాలంటే? ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లాలి? కంటెంట్ పరంగా తీసుకోవాల్సిన జాగరత్తుల ఏంటి? వంటి విషయాలపై సీరియస్ గా డిస్కషన్ చేస్తున్నట్లు సమాచారం.దీనిలో భాగంగా సంక్రాంతి నుంచి బరిలోకి దిగిపోవాలని పావులు కదుతుపుతున్నట్లు తెలిసింది. సంక్రాంతికి విడుదల కాబోతున్న 'వాల్తేరు వీరయ్య'.. 'వీరసింహా రెడ్డి' సినిమాల పంపిణీ తో ఈ డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం ప్రారంభించాలని అనుకుంటున్నారుట. ఈ నేపథ్యంలో నైజాం పంపిణీ రంగంలో హడావుడి మొదలైందంటున్నారు.

# డైరెక్టర్ నేమ్ ఛేంజ్.. టాలీవుడ్ లో రాంతాం!




టాలీవుడ్ సెంటిమెంట్ పరిశ్రమ. కొబ్బరికాయ కార్యక్రమం మొదలు సినిమా రిలీజ్ డేట్ వరకూ ప్రతిదీ సెంటిమెంటుతో కూడుకున్నవే. కోట్లాది రూపాయల పెట్టుబడులతో జూదం ఆడేచోట ఇది సర్వసాధారణం. సినిమావాళ్లకు సెంటిమెంట్లు చాలా చాలా ఎక్కువ అని అనేందుకు ఇందుకే. ఇక సినిమా వాళ్లు పేర్లు మార్చుకోవడం సంఖ్యా శాస్త్రం ప్రకారం తమ పేరులోకి అదనంగా కొన్ని అక్షరాలను చేర్చడం వగైరా వగైరా మార్పులు చూస్తూనే ఉంటాం. ఇప్పుడు ఇదే సెంటిమెంటును ప్రముఖ దర్శకుడు బాబీ కూడా అనుసరిస్తున్నారని అర్థమవుతోంది. నేడు దీపావళిని పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి 154వ చిత్రం టైటిల్ టీజర్ ను విడుదల చేయగా ఇందులో బాబీ పేరు మార్పు చర్చనీయాంశంగా మారింది. టీజర్ ఆద్యంతం రక్తి కట్టించగా కమర్షియల్ ఎలిమెంట్స్తో నిండిన మెగాస్టార్ నయా లుక్ ఆకట్టుకుంది.మాస్ కి డబుల్ ధమాకా ట్రీటివ్వడం ఖాయమని టీజర్ లుక్ వెల్లడించింది. టీజర్ క్రెడిట్స్ లో బాగా పరిశీలిస్తే... దర్శకుడి పేరు మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. %ఖూ% రవీంద్ర అనేది అసలు పేరు.అతని మునుపటి అన్ని చిత్రాలలో అతని అసలు పేరు స్క్రీన్ పేరుగా వేసారు. కానీ ముద్దు పేరు (బాబీ) బ్రాకెట్లలో కనిపిస్తుంది. 'వాల్తేరు వీరయ్య' టీజర్ లో బాబీ పేరు బాబీ కొల్లి అని చూపించగా అసలు పేరు రవీంద్ర ను పూర్తిగా వేయకుండా మినహాయించారు. దర్శకుడి పెట్ నేమ్ బాబీ స్క్రీన్ నేమ్ గా మారగా పెట్ నేమ్ తర్వాత అతని ఇంటిపేరు కొల్లి జోడించారు.ఇక తొలి టీజర్ తోనే బాస్ మెరుపులు మెరిపించడంతో మెగా ఫ్యాన్స్ లో ఆనందానికి అవధుల్లేవ్. మరోసారి అన్నయ్య చిరంజీవిలో గ్యాంగ్ లీడర్ - రౌడీ అల్లుడు తరహా మాస్ హీరోని చూడబోతున్నామన్న ఆనందంలో మునిగి తేల్తున్నారు. చిరు నిప్పులు విరజిమ్మే చెక్కను విసిరిన తర్వాత చివరి క్రెడిట్ లలో 'ఎ బాబీ కొల్లి సినిమా' అని కనిపిస్తుంది. ప్రస్తుతానికి ఈ పేరు మార్పు వెనుక కారణమేమిటో కనుగొనాల్సి ఉంది. 2023 సంక్రాంతికి 'వాల్టెయిర్ వీరయ్య' బాక్సాఫీస్ వద్దకు రానుంది. ఆసక్తికరంగా సంక్రాంతి బరిలో భారీ పోటీ నడుమ ఈ చిత్రం విడుదల కానుంది. బాబీ పేరు అతనికి అన్ని విధాలా సెంటిమెంట్ ప్రకారం వర్కవుటవుతుందో లేదో కాలమే నిర్ణయించాల్సి ఉంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com